

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 14, సెప్టెంబర్ 2026 16 పేజీలు



విజయానికి మార్గం చూపే

విఘ్నేశ్వరుడు

గణపతి పూజకు అత్యంత ప్రాధాన్యత

నెలకొన్న వినాయక వేడుకల సందడి

భక్తుల కోరికలను తీర్చే గణనాథుడు

మండపాల ఏర్పాటుకు అనుమతులు

తొలి పూజలందుకునే వినాయకుడు

నేడు కొలువుదీరనున్న గణనాథులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: ఏ శుభకార్యాన్ని మొదలు పెట్టిన ముందుగా విగ్నేశ్వరుడి పూజను నిర్వహిస్తారు. తలపెట్టిన శుభకార్యానికి ఎలాంటి అడ్డంకులు కలగకూడదనే ఉద్దేశంతో విఘ్నేశ్వరుడు పూజను నిర్వహించటం సాంప్రదా యం. విఘ్నాలను తొలగించి విజయానికి మార్గం చూపే గణనాథుడిగా పేర్కొంటారు. పార్వతీ పరమేశ్వరుల ప్రథమ పుత్రుడు వినాయ కుడు. భాద్ర పద మాసంలో వచ్చే శుద్ధ చవితి రోజున వినాయకుడి పుట్టినరోజును వినాయక చవితి పర్వదినంగా జరుపుకుంటారు. కేవలం విఘ్నాలను తొలగించడం కోసమే కాకుండా ప్రజల్లో అజ్ఞానము, అహంకారాన్ని తొలగించేందుకు కూడా విగ్నేశ్వర పూజలను నిర్వహిస్తారు. అంతేకాకుండా ఏకాగ్రత ధైర్యాన్ని ప్రసాదించమని కూడా ప్రార్థిస్తారు.

దాడుల హడావుడి..

ఫలితాల జాడేది?

విజిలెన్స్ విచారణలకు అంతులేని గడువు పెండింగ్ కేసులతో ఉద్యోగుల సతమతం మారు పేర్ల వ్యవహారంపై సందేహాలు సింగరేణిలో అంతంత మాత్రమే నిఘా?

2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: నిఘా ఉంది. ఫిర్యాదుల స్వీకరణకు వ్యవస్థ ఉంది. దాడులు జరుగుతున్నాయి. విచారణలు సాగుతున్నాయి. ఏటా అవగాహన కార్యక్రమా లూ నిర్వహిస్తున్నారు. మరి ఫలితం ఎం? అవినీతిని అరికట్టే వ్యవస్థగా విజిలెన్స్ ఉండటం ఒకటైతే.. అది వెలికి తీసిన కేసులకు తార్కిక ముగింపు పలకడం మరొకటి. సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థలో ఈ రెండింటి మధ్య అంతరం పెరుగుతున్నదా? అన్న ప్రశ్న ఇప్పుడు ఉద్యోగ వర్గాల్లో, కార్మిక సంఘాల్లో చర్చనీయాంశంగా మారుతోంది.విజిలెన్స్ విభాగం పనితీరును పూర్తిగా తప్పుపట్టడం ఎంత అన్యాయమో.. దాని చర్యలన్నింటినీ విజయాలుగా చిత్రించడం కూడా అంతే సరికాదు. అవినీతి, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై విచారణలు జరపడం, అవసరమైన చోట తనిఖీలు నిర్వహించడం, బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేయడం వంటి బాధ్యతలను ఈ విభాగం నిర్వహిస్తోంది. కొన్ని సందర్భాల్లో వైద్య బోర్డులు, ఉద్యోగ నియామకాలు వంటి సున్నితమైన వ్యవహారాలపై కూడా దృష్టి సారించింది.

త్వరలో ప్రారంభం కానున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్



విద్యార్థులకు పౌష్టిక ఆహారమే లక్ష్యం

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా కరీంనగర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవంలో తెలంగాణ రవాణా, బిసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించింది.

2లో

విద్యార్థులకు రోజొకా వెరైటీ టిఫిన్ ..

రోజు తప్పి మరోక రోజు పాలు

49,025 మంది విద్యార్థులకు లబ్ధి

నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు..

గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
మండపాల ఏర్పాట్లలో యువత, సంఘాలు
ఉత్సవాల వేళ పలకరించిన వర్షాలు
ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని పోలీస్, విద్యుత్ శాఖల సూచనలు

గొల్లపల్లి, ప్రభాతవార్త: భాద్రపద శుద్ధ చవితిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి. వినాయక చవితి సందర్భంగా గణనాథుడిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు యువజన సంఘాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మండపాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పలుచోట్ల భారీ గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.

ఉత్సవాలకు స్వాగతం పలుకుతూ వర్షాలు

కొద్దిరోజులుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలకు గణపతి నవరాత్రి ఉత్సవాల వేళ వర్షాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. ఉత్సవాలకు స్వాగతం పలుకుతున్నట్లుగా పలు ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభమయ్యాయి. రానున్న మూడు, నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గణపతి చేతిలో లడ్డూకు ప్రత్యేక ప్రాధాన్యం

గణపతి విగ్రహం చేతిలో ఏర్పాటు చేసే లడ్డూ ప్రసాదానికి భక్తుల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న లడ్డూను ఉత్సవాల ముగింపు సందర్భంగా వేలం వేస్తుంటారు. ఈ లడ్డూ ప్రసాదాన్ని పొందితే వ్యాపార స్థలంలో ఉంచడం ద్వారా వ్యాపారం అభివృద్ధి చెందుతుందని, వ్యవసాయ క్షేత్రంలో ఉంచితే పంటలు సమృద్ధిగా పండుతాయని భక్తుల్లో విశ్వాసం ఉంది. దీంతో గణపతి లడ్డూ వేలంపాటలకు భక్తులు, వ్యాపారులు, రైతుల్లో ఆసక్తి నెలకొంటోంది.

సెప్టెంబర్ 14న గణేశ్ విగ్రహ ప్రతిష్ఠ

గణేశ్ విగ్రహ స్థాపన, పూజకు సెప్టెంబర్ 14న మధ్యాహ్నం 3:36 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు శుభసమయంగా పండితులు సూచిస్తున్నారు. ఈ సమయంలో భక్తులు గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలని వారు సూచిస్తున్నారు.

నిమజ్జనంపై స్థానికంగా ఏర్పాట్లు

మొదటి రోజే పూజలు నిర్వహించి గణనాథుడిని నిమజ్జనం చేసే ఆనవాయితీ కొన్ని ప్రాంతాల్లో ఉంది. మరికొన్ని చోట్ల 3, 5, లేదా 9 రాత్రులు పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేస్తుంటారు. గ్రామాల్లో స్థానిక పరిస్థితులు, భక్తుల సంప్రదాయాలకు అనుగుణంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిస్తారు. నిమజ్జనం సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. శోభాయాత్రలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

పోలీస్ శాఖ సూచనలు..

ఉత్సవ మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్ ద్వారా ముందస్తుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి.
ఉత్సవాలు, నిమజ్జనం శోభాయాత్రల్లో భారీ డీజేలు, డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై నిషేధం ఉంది.
రాత్రి 10 గంటల తర్వాత మైకులు లేదా ఎలాంటి సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదు.
భద్రతా కారణాల దృష్ట్యా ప్రతి ఉత్సవ మండపం వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
విగ్రహ భద్రత కోసం రాత్రి వేళల్లో ఉత్సవ కమిటీ సభ్యులు లేదా వాలంటీర్లు మండపం వద్ద ఉండాలి.
మండపాల ప్రాంగణంలో మద్యం సేవించడం, జూదం ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, బలవంతంగా చందాలు వసూలు చేయడం చట్టరీత్యా నేరం.
అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలి.

విద్యుత్ శాఖ సూచనలు..

మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం అధికారికంగా తాత్కాలిక ఉచిత విద్యుత్ కనెక్షన్ పొందాలి.
అనధికారికంగా విద్యుత్ లైన్ల నుంచి కరెంట్ తీసుకోవడం చట్టరీత్యా నేరమే కాకుండా ప్రమాదకరం.
విద్యుత్ కనెక్షన్ కోసం నిర్వాహకులు స్వయంగా విద్యుత్ స్తంభాలు ఎక్కరాదు. కేవలం లైన్‌మెన్ లేదా విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారానే కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలి.
మండపాల్లో లైటింగ్, మైక్ సెట్ల కోసం నాణ్యమైన, ఐఎస్ఐ మార్క్ కలిగిన సర్వీస్ వైర్లను మాత్రమే ఉపయోగించాలి.
వైర్లకు ఎక్కడా కటింగ్స్, టేపులతో చేసిన జాయింట్లు లేకుండా చూసుకోవాలి. జాయింట్ల వల్ల షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉంది.
మండప భద్రత కోసం సరైన సామర్థం కలిగిన ఎంసీబీ స్విచ్‌లను మెయిన్ బోర్డు వద్ద ఏర్పాటు చేసుకోవాలి.
ఓవర్‌హెడ్ హైటెన్షన్, లోటెన్షన్ విద్యుత్ లైన్లు వెళ్లే ప్రాంతాల్లో లేదా వాటి కింద మండపాలను ఏర్పాటు చేయరాదు.
షార్ట్‌సర్క్యూట్, విద్యుత్ ప్రమాదం జరిగినా లేదా వైర్లు తెగిపడినా వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేసి విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1912కు లేదా స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలి.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భక్తి భావంతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

విజయానికి మార్గం
చూపే విఘ్నేశ్వరుడు

గణపతి పూజకు అత్యంత ప్రాధాన్యత
భక్తుల కోరికలను తీర్చే గణనాథుడు
తొలి పూజలందుకునే వినాయకుడు
గ్రామాల్లో నెలకొన్న వినాయక వేడుకల సందడి
వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు
నేడు కొలువుదీరనున్న గణనాథులు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ఏ శుభకార్యాన్ని మొదలుపెట్టిన ముందుగా విగ్నేశ్వరుడి పూజను నిర్వహిస్తారు. తలపెట్టిన శుభకార్యానికి ఎలాంటి అడ్డంకులు కలగకూడదనే ఉద్దేశంతో విఘ్నేశ్వరుడు పూజను నిర్వహించటం సాంప్రదాయం. విఘ్నాలను తొలగించి విజయానికి మార్గం చూపే గణనాథుడిగా పేర్కొంటారు. పార్వతీ పరమేశ్వరుల ప్రథమ పుత్రుడు వినాయకుడు. భాద్ర పద మాసంలో వచ్చే శుద్ధ చవితి రోజున వినాయకుడి పుట్టినరోజును వినాయక చవితి పర్వదినంగా జరుపుకుంటారు. కేవలం విఘ్నాలను తొలగించడం కోసమే కాకుండా ప్రజల్లో అజ్ఞానము, అహంకారాన్ని తొలగించేందుకు కూడా విగ్నేశ్వర పూజలను నిర్వహిస్తారు. అంతేకాకుండా ఏకాగ్రత ధైర్యాన్ని ప్రసాదించమని కూడా ప్రార్థిస్తారు. ఓంకార స్వరూపుడు విఘ్నేశ్వరుడు. పార్వతి మాత చేతులమీదుగా పసుపు ముద్దతో అవతరించి గృహాల్లో పసుపు గణపతిగా తొలి పూజలను అందుకుంటున్నాడు గణనాథుడు. వినాయక చవితి రోజు గృహాల్లో వినాయక పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. వినాయక ప్రతిమ, పత్రి, పసుపు, కుంకుమ, అగరువత్తులు, హారతి కర్పూరం, గంధం, సాంబ్రాణి, అక్షింతలు, ఆవు నెయ్యి, నూనె, పంచామృతాలు, పోక చెక్కలు, పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, కలశం, నైవేద్య పదార్థాలు, సుగంధ ద్రవ్యాలతో వినాయక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. 21 రకాల ఆకులతో పూజ చేస్తారు. వినాయక అష్టోత్తరాన్ని చదువుతారు. ఉండ్రాళ్ళు, కుడుములు, వడపప్పు, మామిడాకుల తోరణాలు నైవేద్యంగా సమర్పిస్తారు. అదాంగ పూజను నిర్వహిస్తారు. ఏకవింశతి పత్ర పూజ, ఏక వింశతి దూర్వాయుగ్మా పూజ నిర్వహిస్తారు. ఆకులతో పాటు అక్షింతలు గరికతో కూడా పూజలు చేవడుతారు. వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవడానికి కథలు ఉన్నాయి. ఒకరోజు దేవతలు, మునులు పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ తమకు ఏ పని చేసినా విఘ్నాలు కలగకుండా ఒకరిని అధిపతిగా నియమించమని కోరారు. గజాననుడు మరుగుజ్జు కావడం అయ్యాధిపత్యం తనక ఇవ్వమని కుమారస్వామి తన తండ్రి పరమేశ్వరుని వేడుకుంటాడు. సమస్య పరిష్కారానికి శివుడు ఇరువురు కుమారులను చూచి మీలో ఎవరు ముల్లోకములలోని పుణ్య నదులలో స్నానం చేసి ముందుగా నా వద్దకు వస్తారో వారికి ఆధిపత్యం ఇస్తానని చెప్తాడు. దీంతో కుమారస్వామి తన నెమలి వాహనం ఎక్కి వాయువేగంగా వెళ్తాడు. అంత గజాననుడు భిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి అయ్యా నా అసమర్థత తమకు తెలిసి కూడా ఈ పరీక్ష తగునా అని వేడుకుంటాడు. తనకు ఉపాయం చెప్పి రక్షించమని ప్రార్థిస్తాడు వినాయకుడు. ఒకసారి నారాయణ మంత్రం పట్టించమని నారాయణ మంత్రాన్ని పరమేశ్వరుడు విగ్నేశ్వరుడికి ఉపదేశిస్తాడు. ఈ క్రమంలో వినాయకుడు సంతోషించి అత్యంత భక్తితో నారాయణ మంత్రం జపించు తల్లిదండ్రులకు మూడుసార్లు ప్రదక్షిణములు చేసి కైలాసంలో ఉండిపోతాడు. నారాయణ మంత్ర ప్రభావంతో అంతకు పూర్వము గంగానదికి స్థానానికి వెళ్లిన కుమారస్వామికి తన అన్న గజాననుడు నదిలో స్నానమాడి తనకు ఎదురుగా వస్తున్నట్లు కనిపిస్తాడు. మూడు కోట్ల 50 లక్షల నదులలో కూడా అలాగే చూచి ఆ చర్యపరచు కైలాసానికి వెళ్లి తండ్రి సమీపంలో ఉన్న గజాననుడు ని చూసి నమస్కరించి తన బలమును కుమారస్వామి నిందించుకుంటాడు. అన్నగారి మహిమ తెలియక ఆ విధంగా అన్నానని కుమారస్వామి తనను క్షమించమని తండ్రి పరమేశ్వరుడిని వేడుకుంటాడు. ఆధిపత్యము అన్నగారికే ఇవ్వమని ప్రార్థిస్తాడు. ఈ క్రమంలో పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థి నాడు గజాననుడు విఘ్నాధిపత్యము స్వీకరించడంతో విఘ్నేశ్వరుడిగా కీర్తింపబడ్డాడు. విగ్నేశ్వరుడిది ఎలుక వాహనము. నాటినుండి విగ్నేశ్వరుడు పూజను ఎంతో నిష్టతో నియమాలతో నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజు వినాయకుడి కథను చదివి వినిపిస్తారు.

దాడుల హడావుడి.. ఫలితాల జాడేది?

విజిలెన్స్ విచారణలకు అంతులేని గడువు
పెండింగ్ కేసులతో ఉద్యోగుల సతమతం
మారు పేర్ల వ్యవహారంపై సందేహాలు
సింగరేణిలో అంతంతమాత్రమే నిఘా?

గోదావరిఖని, ప్రభాతవార్త: నిఘా ఉంది. ఫిర్యాదుల స్వీకరణకు వ్యవస్థ ఉంది. దాడులు జరుగుతున్నాయి. విచారణలు సాగుతున్నాయి. ఏటా అవగాహన కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు. మరి ఫలితం ఎం? అవినీతిని అరికట్టే వ్యవస్థగా విజిలెన్స్ ఉండటం ఒకటైతే.. అది వెలికి తీసిన కేసులకు తార్కిక ముగింపు పలకడం మరొకటి. సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థలో ఈ రెండింటి మధ్య అంతరం పెరుగుతున్నదా? అన్న ప్రశ్న ఇప్పుడు ఉద్యోగ వర్గాల్లో, కార్మిక సంఘాల్లో చర్చనీయాంశంగా మారుతోంది.విజిలెన్స్ విభాగం పనితీరును పూర్తిగా తప్పుపట్టడం ఎంత అన్యాయమో.. దాని చర్యలన్నింటినీ విజయాలుగా చిత్రించడం కూడా అంతే సరికాదు. అవినీతి, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై విచారణలు జరపడం, అవసరమైన చోట తనిఖీలు నిర్వహించడం, బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేయడం వంటి బాధ్యతలను ఈ విభాగం నిర్వహిస్తోంది. కొన్ని సందర్భాల్లో వైద్య బోర్డులు, ఉద్యోగ నియామకాలు వంటి సున్నితమైన వ్యవహారాలపై కూడా దృష్టి సారించింది.

దాడి జరిగిందంటే.. కథ ముగిసినట్టేనా?.....

కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కార్యాలయానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ తనిఖీలు, విచారణ చేపట్టినట్లు సమాచారం. ఇలాంటి చర్యలు సంస్థలో అవినీతికి వ్యతిరేకంగా నిఘా వ్యవస్థ అప్రమత్తంగా ఉందనే భావన కలిగిస్తాయి. కానీ ఒక కార్యాలయంలో తనిఖీ జరగడం, కొన్ని పత్రాలు పరిశీలించడం, విచారణ ప్రారంభించడం మొదటి అడుగు మాత్రమే. ఆ విచారణ ఎప్పుడు పూర్తవుతుంది? బాధ్యత ఎవరిదో ఎప్పుడు తేలుతుంది? తప్పు చేసినవారిపై ఏ చర్య తీసుకున్నారు? తప్పు చేయని ఉద్యోగికి ఎప్పుడు విముక్తి లభిస్తుంది? ఇవే అసలు ప్రశ్నలు.ఫిర్యాదుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం, ఉద్యోగుల్లో అవగాహన కల్పించడం మంచి చర్యలే. అవినీతి సమాచారం అందించేవారిని ప్రోత్సహించేందుకు బహుమతి ప్రకటించడం కూడా నిఘా వ్యవస్థకు బలం చేకూర్చే అంశమే. కానీ ఫిర్యాదు పెట్టెను పెద్దదిగా చేయడం కంటే.. దానిలో పడిన ఫిర్యాదుకు సమాధానం చెప్పే వ్యవస్థ బలంగా ఉండాలి.

పెండింగ్ ఫైళ్లలో మగ్గుతున్న న్యాయం....

సింగరేణి విజిలెన్స్ వ్యవస్థపై వినిపిస్తున్న ప్రధాన విమర్శ ఇదే. కొన్ని కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒక కేసు పెండింగ్‌లో ఉండటం అంటే కేవలం ఒక ఫైలు కార్యాలయంలో ఉండిపోవడం కాదు. దాని వెనుక ఒక ఉద్యోగి భవిష్యత్తు ఉండవచ్చు. ఒక కుటుంబం జీవనోపాధి ఉండవచ్చు. ఒక వారసత్వ ఉద్యోగం ఆశగా ఉండవచ్చు.మారు పేర్ల వ్యవహారాలు ఇందుకు ఉదాహరణగా కార్మిక సంఘాలు ప్రస్తావిస్తున్నాయి. గతంలో వెలుగుచూసిన అనుమానాలు, విజిలెన్స్ కేసుల కారణంగా వారసత్వ ఉద్యోగాలు, నియామకాల కోసం కొందరు కుటుంబాలు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నాయని సంఘాల నాయకులు చెబుతున్నారు. నిజమైన అక్రమాన్ని పట్టుకోవడం నిఘా విభాగం బాధ్యతే. అయితే విచారణలో నిర్దోషిత్వం తేలితే వారిని అదే వేగంతో బయటకు తీసుకురావడం కూడా వ్యవస్థ బాధ్యత కాదా?.

పెద్దఘటన ల పై నిఘా కరువు?.....

సింగరేణిలో అవినీతి అంటే కేవలం వ్యక్తిగత లంచాలకే పరిమితం కాదు. వేల కోట్ల రూపాయల టెండర్లు, కాంట్రాక్టులు, కొనుగోళ్లు, యంత్రాల వినియోగం, బొగ్గు ఉత్పత్తి-రవాణా, నిల్వల నిర్వహణ వంటి విస్తృత ఆర్థిక వ్యవహారాలూ ఉన్నాయి. ఇక్కడ జరిగే ప్రతి నిర్ణయానికి ప్రజా ధనం, సంస్థ ఆస్తులు, చివరికి కార్మికుల భవిష్యత్తు ముడిపడి ఉంటుం ది.అందుకే విజిలెన్స్ నిఘా కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించే విధానంగా ఉండకూడదు. ముందస్తు నిఘా, వ్యవస్థాగత పరిశీలన, ప్రమాదకరమైన లావాదేవీల గుర్తింపు, టెండర్లలో పారదర్శకత పరిశీలన వంటి చర్యలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

నిఘాకు కొలమానం ఏంది?.....

ఏటా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం అవసరమే. అవినీతిపై ఉపన్యాసాలు చేయడమూ అవసరమే. కానీ నిఘా వ్యవస్థకు అసలు కొలమానం సభలు కాదు.. ఫలితాలు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి అన్నది కాదు.. ఎన్ని పరిష్కరించబడ్డాయి అన్నదే ముఖ్యం. ఎన్ని దాడులు జరిగాయి అన్నది కాదు.. ఎన్ని అక్రమాలు రుజువయ్యాయి అన్నదే ముఖ్యం. ఎంతమందిపై చర్యలు తీసుకున్నారన్నదే కాదు.. నిర్దోషులకు ఎంత త్వరగా న్యాయం చేశారు అన్నదీ అంతే ముఖ్యం. సింగరేణి విజిలెన్స్ వ్యవస్థపై అనుమానాల మబ్బులు కమ్ముకోవాల్సిన అవసరం లేదు. అదే సమయంలో పెండింగ్ కేసులపై ప్రశ్నలకు సమాధానాలు లేకుండా నిశ్శబ్దంగా ఉండటమూ సమర్థనీయం కాదు. పాత కేసులకు కాలపరిమితితో పరిష్కారం, నిర్దోషులకు సత్వర ఉపశమనం, భారీ ఆర్థిక వ్యవహారాలపై ముందస్తు నిఘా, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకమైన చర్యలు ఇవే నిఘా వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచగలవు.

ఇంట్లోంచి వెళ్మిపొమ్మంటున్న కన్నకొడుకు

అయ్యా న్యాయం చేయండి అధికారులను వేడుకుంటున్న వృద్ధ దంపతులు.. పట్టించుకోని పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : వృద్ధ దంపతులమైన తమను త మ"కన్న కొడుకే ఇంట్లోంచి వెళ్మిపొమ్మంటున్నాడు.. ఇల్లు అమ్మేస్తానంటున్నాడు.. ఈ వయసులో మేమెక్కడికి వెళ్ళాలి, తల్లి హార్ట్ పేషెంట్ అయిన కొడుకు కనికరం చూపడం లేదని, ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకవెళ్లి న న్యా యం చేయయడం లేదంటూ మాకు న్యాయం చేయండి" అంటూ దేవులపల్లి లక్ష్మణ్ జయలక్ష్మీ దంపతులు శనివారం తమ ఇంటి ఎదుట బైఠాయించి అధికారులను వేడుకుంటున్న ఈ ఘటన కరీంనగర్ కొత్తరాంపూర్‌లో చోటుచేసుకుంది.

బాధితులువృద్ధ దంపతుల వివరాల ప్రకారం : జమికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన లక్ష్మణ్ 2010లో ఉద్యోగ విరమణ పొందారు. ఆయనకు కుమారుడు రవికుమార్, ఓ కుమార్తె ఉన్నారు. కుమారుడు రవికుమార్ హైదరాబాద్‌లో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. కొత్తి రాంపూర్‌లో 2002లో లక్ష్మణ్ నిర్మించుకున్న ఇంటిని రవికుమార్ తన పేరిట గిఫ్ట్ డీడ్ చేయించుకున్నాడు. 2021 నుంచి ఆ ఇల్లు విక్రయిస్తానని, ఖాళీ చేయా లని కుమారుడు తమను వేధిస్ ్నాడని దంపతులు ఆరోపించారు. ఈ విషయం సి పి దృష్టికి తీసుకవెళ్తే వన్ టౌన్ పోలీసుల వద్ద కు పంపించారని, వారు పెద్దమనుషులతో మాట్లాడు కొండ ని చెప్పడం మూలంగా మరింత ఇబ్బందులు తన కొడుకు ద్వారా ఎదురవుతున్నాయన్నారు. ఇంటి అద్దె



ద్వారా వచ్చే ఆదాయం తప్ప తమకు మరో ఆధారం లేదని వృద్ధ దంపతులు వాపోతున్నారు. తమకు ఆధారంగా ఉన్న ఇంటిపై చేసిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి, తమకు న్యాయం చేయాలని ఇంటిముందు నిరసన తెలుపుతూ అధికారులను వేడుకున్నారు

నేరాలు-దారుణాలు



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త: రామకృష్ణ సేవాసమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్న నిరుపేదల అంత్యక్రియల ఆర్థిక సహాయంలో భాగంగా ఆదివారం చొప్పదండి మున్సిపాలిటీ పరిది 13వ వార్డ్ లో నివాసం ఉంటున్న మంద సురేష్ అనారోగ్యంతో మృతి చెందగా అతని తండ్రి బాల్యంలోనే మృతి చెందగా అతనికి తల్లి ఉంది ఇప్పుడు తల్లి ఒంటరి కాగా దయనీయ స్థితిని అర్థం చేసుకుని. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా దాత దూస రవి స్పందించి రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు అందించి మంద సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని ఆ ఈశ్వరుడు ప్రసాదించాలని కోరారు. శ్రీనివాస ఇండస్ట్రీస్ మంగళపల్లి యాజమాన్యం తరుపున కొల్లూరి ఆనందం, తోడుపునూరి సత్యనారాయణ 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మంద సురేష్ కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవాసమితికి దాత దూస రవి, శ్రీనివాస ఇండస్ట్రీ మంగళపల్లి కృతజ్ఞతలు తెలియ జేసారు. ఇలాంటి మనసున్న మహారాజులు ముందుకు వచ్చి దహన సంస్కారాలకు సహకరించవలసిందిగా దాతలు ముందుకు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రధాన సలహాదారులు కొల్లూరి ఆనందం, సభ్యులు పడకంటి కృష్ణ పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో గేదె మృతి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త మం డలములోని రేపాక గ్రామంలో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. రైతు కోదాని బాల య్యకు చెందిన గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. ఉదయా న్నే గేదెను మేతకు తీసు కెళ్తుండగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఆనుకొని ఉన్న వైర్‌ను గేదె తాకింది.దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ వైరు రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం,ఉప సర్పంచ్ మహేష్,స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

వీణవంక ప్రభాతవార్త : మామిడాలపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంకణా ల జగదీశ్వర్ రెడ్డి తల్లి సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది.తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న హుజురాబాద్ కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తమ నాయకులతో కలిసి ఆదివారం మామిడాలపల్లి గ్రామానికి చేరుకుని మృతురాలి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి, మృతికిగల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయమూలో కుటుంబానికి అండగా ఉంటానని తెలిపాడు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,సీనియర్ నేత సాహెబ్ హుస్సేన్,జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలీల సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, నేతలు ఏలే మధుసూదన్,లక్ష్మణ్ తో పాటు తదితరులు ఉన్నారు.





ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్, ఆయాల జీతాలు చెల్లించాలి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త: గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ లు, ఆయాల జీతాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాల యూనియన్ రాష్ట్ర న్యాయ సలహాదారు జక్కనపల్లి గణేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎం.లక్ష్మణ్ లు డిమాండ్ చేసారు. పట్టణంలోని స్నేహా ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో జరిగిన యూనియన్ సమావేశానికి ముఖ్య అతిథులు గా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడ్హాక్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సుమయా సఫాఫ్, కో కన్వీనర్ లుగా గుండ మమత, ఇటికాల ధనూజ, జవ్వాజి శ్రావ్య, బర్రె మోనిక, దొంత అనిత, మేడి మోనిక, అడప భాగ్యలక్ష్మి, జాయింట్ కన్వీనర్ లుగా ఈదురు పద్మ, అక్కల మోనిక, ఐతం మమత, పారిపల్లి శ్రీలత లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ పాఠశాలల వర్కర్ లు కే.శ్యామల, పీ.కవిత, బీ.రవళి, మోనిక, మమత, శిరీష, అనిత, సౌజన్య, రజిత, లత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఉప సర్పంచ్ పరామర్శ

మంథని ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలో గల 7వ వార్డు, విశ్వబ్రాహ్మణ వీధికి చెందిన మాజీ వార్డు సభ్యులు, సీనియర్ రాజకీయవేత్త దివంగత జం బోజు రాజయ్య సతీమణి జంబోజు రమణ మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ఆదివారం పరామర్శించారు. అనారోగ్యం తో ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న ఆమె ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వారి కుమారుడైన జంబోజు లక్ష్మణ్ ను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన చికిత్స పొంది త్వరగా కోలుకోవాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన అలిశెట్టి రాంబాబు తల్లి అలిశెట్టి బుచ్చమ్మ ఇటీవల మరణించి, మృతురాలి కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు దుండే మల్లేష్ పరామర్శించారు. ఆదివారం అలిశెట్టి బుచ్చమ్మ దశదిన కర్మ నిర్వహించగా, ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట పెరిక సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, జిల్లా పెరిక సంఘం నాయకులు బత్తుల రమేష్, లైశెట్టి మొగిలి, దుండే రాజేందర్, దొమ్మటి రవి, దొమ్మటి రాజన్న, సుద్దపల్లి రాజయ్యతోపాటు తదితరులున్నారు.





మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు బందారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న తల్లి బందారపు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు పరామర్శించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బండ వసంత రెడ్డి, దుండే రాజేందర్, గోవిందుల ఆనంద్, రవి తదితరులున్నారు.



రౌడీ షీటర్ లను హెచ్చరించిన ఎస్సై

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త గణేశ నవరాత్రులలో రౌడీ షీటర్లు పాత నేరస్తులు గొడవలు అల్లర్లు సృష్టించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులను మండల రౌడీ షీటర్ లను పిలిపించి ఎలాంటి అల్లర్లకు గొడవలకు పాల్పడదని వారిని హెచ్చరించారు

హాస్టల్ నుంచి బాలుడు మిస్సింగ్...

మార్గమధ్యంలో గుర్తింపు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం తెల్లవారు జామున ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. కొద్ది గంటల్లోనే బాలుడు దొరకడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన బొంగోని శ్రీనివాస్ స్వప్న దంపతుల కుమారుడు స్నితన్ (12) హుజురాబాద్ శివారులోని గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆదివారం ఉదయం 5.30 గంటల సమయంలో బాలుడు పాఠశాలలో కనిపించక పోవడంతో అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే తండ్రి శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు హుటాహుటిన గ్రామం నుంచి పాఠశాలకు బయలుదేరారు. వారు వస్తున్న మార్గ మధ్యం లోనే బాలుడు నడుచు కుంటూ వెళ్తూ కనిపించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తమ కుమారుడు పాఠశాల నుంచి సులువుగా బయటకు రావడం వెనుక సిబ్బంది నిర్లక్ష్యం ఉందని తల్లిదండ్రులు ఆరోపించారు. అయితే, బాలుడు పాఠశాలలో చేరినప్పటి నుంచి హాస్టల్‌లో ఉండనని మా రాం చేసేవాడని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పాఠశాలకు కనీసం ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) లేకపోవడం వల్లే విద్యార్థుల భద్రతకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రిన్సిపాల్ సంపత్ విచారం వ్యక్తం చేశారు.

మానవత్వానికి ప్రతీకగా డెడ్‌బాడీ ఫ్రీజర్ అందజేత



భీమారం, ప్రభాతవార్త: ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న దుబాయ్ ఎల్లాల శ్రీనివాస్ సేవా సమితి మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమితి అధ్యక్షుడు చిలువేరి రవి డేవిడ్ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను భీమారం గ్రామ ప్రజలు, పాలకులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ తన పేరు మీద చారిటీ ప్రారంభిస్తామని చెప్పినప్పుడు మొదట తాను వద్దన్నానని, అయితే సమితి సభ్యులు తమ సేవా కార్యక్రమాల లక్ష్యాలను వివరించడంతో అంగీకరించానని తెలిపారు. ఇప్పటివరకు ఎల్లాల శ్రీనన్న సేవా సమితి ఆధ్వర్యంలో 150కుపైగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఎవరి వద్దా విరాళాలు తీసుకోకుండా సమితి సభ్యులంతా తలా కొంత చొప్పున నిధులు సమకూర్చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దుబాయ్‌లోని భారత ఎంబసీలో కూడా ఎల్లాల శ్రీనన్న సేవా సమితికి మంచి గుర్తింపు ఉందని తెలిపారు. దుబాయ్‌లో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమితి సభ్యులు దగ్గరుండి సహాయం చేస్తున్నారని చెప్పారు. అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా మృతి చెందితే వారి మృతదేహాలను స్వగ్రామాలకు తరలించేందుకు కూడా సమితి సహకరిస్తోందన్నారు. అనంతరంవారు మాట్లాడుతూ భీమారం గ్రామంతో పాటు మండల ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడేలా డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను అందించిన ఎల్లాల శ్రీనన్న సేవా సమితికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఫ్రీజర్‌ను సక్రమంగా వినియోగిస్తూ భద్రపరచుకోవడం ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి సంజీవ్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి, ఒడ్యాడ్ సర్పంచ్ లు, మకిలీ దాసు, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ పరమేశ్వర్, మాజీ సర్పంచ్‌లు ఉత్కం శంకర్ గౌడ్, అంగడి ఆనంద్, ఎంపీటీసీ అర్జున్, సీహెచ్. రఘు, రాఘవ రెడ్డి, డాక్టర్ కొన్నత జోషీ, మోహన్ రెడ్డి, నేరాళ్ల శ్రీనివాస్, కిషన్ లతోపాటు భీమారం మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభం





ఐదు విభాగాల్లో పోటీలకు శ్రీకారం
ఉత్సాహంగా పాల్గొన్న వివిధ గనుల క్రీడాకారుల
క్రీడల్లో రాణించి తదుపరి స్థాయికి వెళ్లాలని పిలుపు
కోల్‌ఇండియా స్థాయిలో సత్తా చాటాలని ఆకాం

గోదావరిఖని, ప్రభాత వార్త: సింగరేణి రామగుండం ఏరియా1లో ఉద్యోగుల అంతర్గత క్రీడా పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఉద్యోగుల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2026-27 సంవత్సరపు పోటీల్లో భాగంగా స్థానిక సీఈఆర్ క్లబ్‌లో టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, దేహదారుఢ్యం, బల ప్రదర్శన, బరువులెత్తడం విభాగాల్లో పోటీలకు శ్రీకారం చుట్టారు.పోటీలను సివిల్ విభాగం ఉప ప్రధాన మేనేజర్ కే.డీ.ఎన్. వరప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. అక్కడా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి కోల్‌ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఆర్‌జీ1 ఏరియా పరిధిలోని వివిధ గనులు, విభాగాలకు చెందిన ఉద్యోగ క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా విభాగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులు పోటీపడ్డారు. ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించేందుకు ఈ పోటీలు దోహదపడనున్నాయి. కార్యక్రమంలో ఉద్యోగుల క్రీడా సమాఖ్య గౌరవ కార్యదర్శి జి. హనుమంతరావు, సమన్వయకర్త గాండ్ల రాజయ్య, వివిధ గనులకు చెందిన క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్,/ఇబ్రహీంపట్నం :

మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ధర్మసాగర్ తండాలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాలను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ మండలాలు, గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. అలాగే సోమవారం ఉదయం మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్యాషియర్ జగదీశ్వర్, దొంతుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు



గొల్లపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఉత్సవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాన్ని మహిళలు మంగళహారతులతో స్వాగతించగా.. భాజాభజంత్రీలు, డీజే చప్పుళ్ల నడుమ బాణా సంచా ల కాల్చుతూ యువత ఉత్సాహంగా పాల్గొని విగ్రహాన్ని మండపం వద్దకు అంగరంగ వైభవంగా తరలించారు.భారీ వినాయక విగ్రహం ఊరేగింపుగా తరలివెళ్లడంతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. మహిళలు, యువత, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మండపం వద్దకు తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం సభ్యులు మాట్లాడుతూ.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం కమిటీ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త





నిజామాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందిన భాస్కర్ కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణానికి చెందిన రాగిని భాస్కర్ కాగజ్‌నగర్ గిరిజన అభివృద్ధి సహాయ అధికారిగా సేవలందించిన అనంతరం నిజామాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆదివారం కోరుట్ల మున్నూరు కాపు జేఏసీ కార్యాలయంలో ఆయన ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలిశేట్టి గంగారెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారి శంకర్, రేగుల మోహన్, ఇట్యాల రాజేందర్, ఆకుల మదన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాముల అమరేందర్, మోర్తాడ్ రాజశేఖర్, ఎం. శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు రాగిని భాస్కర్‌ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కోరుట్ల ప్రాంతానికి చెందిన రాగిని భాస్కర్ ఉన్నత పదవికి పదోన్నతి పొందడం అభినందనీయమని, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా ఆయన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. రాగిని భాస్కర్‌కు పలువురు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



కంప్యూటర్ సైన్స్ మంజూరికీ మంత్రి వివేక్ కు వినతి

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చే విద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ సైన్స్ విభాగం మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు సంబంధిత రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులో మంత్రిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు జువ్వడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకపు కార్పొరేషన్ ఛైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, పలువురు పాల్గొన్నారు

పంటల నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భీమారం, ప్రభాతవార్త: పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఏఈఓ బి. సురేందర్ నాయక్ సూచించారు. రైతులు పట్టా పాస్‌బుక్‌తో సంబంధిత సర్వేయర్‌ను సంప్రదించి వరి సన్న, దొడ్డు రకాలు మొక్కజొన్న తదితర పంటలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేయించుకోని రైతులకు మార్కెట్‌లో పంట విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. మన్నెగూడెం గ్రామ సర్వేయర్ జమ్మికుంట గణేష్, లింగంపేట గ్రామ సర్వేయర్ ఏడ్ల అజయ్ ను సంప్రదించాలని సూచించారు. రైతులు పంట నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఏఈఓ కోరారు.

గత ప్రభుత్వం కులవృత్తులతో పాటు రైతాంగాన్ని ప్రోత్సహించింది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గత ప్రభుత్వం కులవృత్తులతో పాటు రైతాంగాన్ని ఎంతో ప్రోత్సహించిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జీవన్ రెడ్డి నివాసంలో మాజీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడు పుల్ల మహేష్ వారి సహచరులతో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి చేతుల మీదుగా కండువ కప్పుకొని బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు పుల్ల మహేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జీవన్ రెడ్డి మహేష్ తో పాటు వారి సహచరులు ఓగ్గు రాజిరెడ్డి, పుల్ల గంగాధర్ జీవన్ రెడ్డి చేతుల మీదుగా కండువ కప్పుకొని బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు జీవన్ రెడ్డి మాట్లాడుతూ... యువజన నాయకుడు మాజీ ఎన్ ఎస్ యు ఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు మహేష్ మిత్రులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముందుకు వచ్చినందుకు వారిని హృదయపూర్వకంగా స్వాగతం చెప్తున్నానురాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగం తో పాటుగా కులవృత్తులను కూడా ప్రోత్సహించే విధంగా యాదవులు కానీ గొల్ల కురుమలు గాని మత్స్య కార్మికులు ముదిరాజులు గంగపుత్రులు కానీ గీతా కార్మికులు నేత కార్మికులు ఎవరైనా కానీ కుల వృత్తులను ప్రోత్సహించే విధంగా కెసిఆర్ ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందియాదవులకు గొల్ల కురుమలకు సంబంధించి వృత్తి గొర్ల కాపరులు జీవాలతో వారి జీవన మనుగడను కొనసాగిస్తారు అటువంటి వారిని ప్రోత్సహింప చేయాలని భావనతోని నా సుదీర్ఘ ప్రజా జీవితం అనుభవంలో దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేకంగా ప్రతి గొర్ల కాపర్ల కుటుంబానికి 20 గోర్లు 5 పొట్టేలు ఇచ్చే విధంగా కేసీఆర్ గారు కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం గతానికంటే మరింత ప్రోత్సాహంగా కార్యక్రమాన్ని అమలు చేస్తామని ఎన్నికలలో పేర్కొన్నప్పటికీ ఆ కార్యక్రమమే కనుమరుగైపోయింది గొల్ల కురుమలు వాస్తవంగా సమాజంలో వ్యవసాయానికి నిలిచేది మా గొర్ల కురుమలని చెప్పక తప్పదువాళ్లు వ్యవసాయంలో పాలుపంచుకోవడంతో పాటుగా భూమి సాగు కావడాని కొరకు సేంద్రియ ఎరువు తోడ్పడడానికి ఇంతగానో ఉపకరిస్తారు వారిని ప్రోత్సహింపచేయడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాలి వారితో పాటుగా మత్స్య కార్మికులు గంగపుత్రులు గాని ముదిరాజులు సోదరులు గాని వారికి సంబంధించి కూడా చేప నారు పంపిణీ గతంలో ఆరంభంలో సెప్టెంబర్ లో చేపనారు చెర్లల్ల పడుతుండే ఇవాళ ఇంతవరకు టెండర్ ప్రక్రియ చేపట్టడం జరగలేదుగీతా కార్మికులు కూడా అనేక వృత్తిపరంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు గ్రామాలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోవడం దానితో గీత కార్మికుల కులవృత్తికి అవరోధం ఏర్పడుతుందినేత కార్మికులు



ఒకప్పుడు పద్మశాలి సోదరులు మనకు తినడానికి ఆహారం ఎంత ప్రాధాన్యత సంతరించుకుంటుందో కట్టుకోవడానికి బట్ట అంతా ప్రాధాన్యత సంతరించుకుంటుందినేత కార్మికులు పవర్లూమ్స్ వారికి కావలసిన సౌకర్యాలు రాయితీల కల్పన ప్రభుత్వం నిలిపివేయడంతోని వారు ముందుకు పోవలేక పోతున్నారుఆడబిడ్డలు బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ వారికి గత ప్రభుత్వం ఆనాడు కేసీఆర్ గారు ప్రావిడెంట్ ఫండ్ చెల్లించేవారికి బీడీ కార్మికులకు ఎవరైనా ప్రత్యేకంగా పెన్షన్ సౌకర్యం కల్పింప చేశారురాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రెండు వేల పెన్షన్ 4000 చేయడం జరుగుతుందని పేర్కొన్నారు 2000 4000 చేయడం పక్కన పెడితే అసలు 2000 దిక్కు లేకుండా అయిపోయింది ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో ప్రభుత్వం మార్పిడి జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 33 మాసాలు గడుస్తుంది అమలు అవుతున్న ఆసరా పెన్షన్స్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ గారు అమలు చేసినటువంటి యొక్క పెన్షన్లు మినహా ఇంతవరకు అదనంగా ఒక పెన్షన్ కూడా అమలు చేయలేకపోవడం బాధాకరంవృద్ధులు వయసు మీద పడ్డ తదుపరి ఆరోగ్యలకు సంబంధించి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం వారికి కనీసం పెన్షన్ సౌకర్యం కల్పింప చేయడం ప్రభుత్వ బాధ్యపుల్ల మహేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం నాకు తోడునిలవడానికి నేను కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర పున అభివృద్ధి కొరకు పాటు పడడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందో నాతో తోడు నిలవడానికి పుల్ల మహేష్ గారు వారి సహచరులతో పాటుగా బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడానికి ముందుకు వచ్చిన వారికి హృదయ పూర్వక స్వాగతం తెలుపుతు భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రతిష్టతతోనే మన రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉంది అందరం కూడా ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేసీఆర్ గారు చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలిఈరోజు పుల్ల మహేష్ జన్మదినం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయకంగా పేర్కొంటున్నాను ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోని వారు సమాజ సేవకు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి వారు తోడుండాలని నాకు తోడు నిలుస్తారని వారి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను

మట్టి వినాయకుడే మేలైన ఎంపిక

రసాయన విగ్రహాలతో జలకాలుష్యం
ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత
మట్టి విగ్రహాల వినియోగంపై అవగాహ
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త: వినాయక చవితి పండుగను పర్యావరణహితంగా నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా సంప్రదాయాన్ని కొనసాగించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ఆమె ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు మట్టి విగ్రహాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రసాయన రంగులు, ఇతర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని సంధ్యారాణి తెలిపారు. నీటిలోని జలచరాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని.. ప్రతి పౌరుడు తన వంతు





బాధ్యతగా భావించాలని సూచించారు.మట్టి వినాయకులను పూజిద్దాం.. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో మట్టి విగ్రహాలను స్వీకరించి పర్యావరణహిత పండుగకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఎల్తూరి సరిత, నాయకులు కొట్టే నరేష్, అందే రాజ్‌కుమార్‌చారి, సాతిరి గంగరాజు, కొమ్మల స్వామి, జక్కుల ప్రవీణ్-పద్మ, ఎల్తూరి రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, హనుమాన్ల వెంకటేష్, అంకరి భరత్, మిస వికాస్, లింగాల శంకర్, నిహారిక తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనికి ఈనాడు మొదటి పేజీ జిల్లా లీడ్ తరహాలో మరింత పదునైన 5-6 ప్రత్యామ్నాయ శీర్షికలు కూడా ఇస్తాను.





పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్ట..

రాయికల్ ప్రభాతవార్త: గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ పరిరక్షణ హితం కావాలని ఆకాంక్షిస్తూ రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామంలో వితరణ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల చెరువులు,కుంటలు కలుషితమవుతున్నాయని దీనితో పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజలకు అనారోగ్యాలను గురి చేస్తున్నాయని, దీనిని అరికట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ ఇద్ధం సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వాసరి రవి,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి,నాయకులు బీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్,మల్లారెడ్డి, రాజేందర్,మహేందర్,బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి,హిమాన్స్ రెడ్డి పాల్గొన్నారు



వాలీబాల్ టోర్నమెంట్లో విన్నర్ గా పర్లపల్లి జట్టు.

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము చల్లూరు గ్రామములో అదే గ్రామ నేతాజీ యూత్ క్లబ్ ఫ్రెండ్లీ ఇన్విటేషన్ ఆధ్వర్యములో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో పర్లపల్లి జట్టు విన్నర్ గా నిలిచి మొదటి బహుమతి 8వేలు అందుకున్నారు. ఇదిలా ఉండగా చల్లూరు జట్టు ద్వితీయ స్థానములో నిలిచి 4 వేల బహుమతి అందుకున్నారు.ఈ టోర్నీ కి సహాయ సాహకారాలు అందించిన దాతలు, గ్రామ యువకులకు నేతాజీ యూత్ క్లబ్ పక్షాన ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ మార్కెట్ చైర్మన్ వాలబాలకిషన్ రావు,సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ విండో చైర్మన్ పెద్ది మళ్ళా రెడ్డి,మాజీ సర్పంచ్ నారాయణ,ఉప సర్పంచ్ వసిఒద్దీన్ లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్య త

డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాధ్యతగా తీసుకోవాలని డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ అన్నారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసుదేవా హాస్పిటల్ లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీరు, నేల, పర్యావరణానికి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోలా అన్నా రెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్, టి.వి. రావు, బండిపల్లి వెంకటరమణ, హుజూరాబాద్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ మనోజ్, అడ్వకేట్ చల్లూజు భూమాచారి, ప్రసాద్, సాగర్ రెడ్డి, పులాల శామ్, నాగేశ్వర్, కుమారస్వామి, వెంకన్న, డా.చక్రవర్తుల రమణాచారి, డా.జి.ఎం. కిరణ్, డా.పురుషోత్తం, డా.అశోక్, డా.సౌమ్య, డా.సాయి మేఘన, డా.సాయి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.



పారంపర్య వైద్య సేవలకు పురస్కారం

20 ఏళ్ల సేవలకు గుర్తింపు
చిదురాల రవీందర్‌కు ఉత్తమ వైద్య పురస్కారం
భద్రాచలం మహాసభల్లో సత్కారం
ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో అవగాహనకు కృషి



గోదావరిఖని, ప్రభాతవార్త: పారంపర్య ఆయుర్వేద వైద్య రంగంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న వైద్యులు చిదురాల రవీందర్‌కు ఉత్తమ వైద్య పురస్కారం లభించింది. భద్రాచలంలోని పద్మశాలి కల్యాణ మండపంలో తెలంగాణ పారంపర్య వైద్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వితీయ మహాసభల్లో ఆయనను సత్కరించారు. శ్రీశ్రీశ్రీ అమరావతి శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి పారంపర్య వైద్యులు మహాసభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెండు దశాబ్దాలుగా అందిస్తున్న వైద్య సేవలను మహాసభ ప్రతినిధులు గుర్తించారు. రాష్ట్ర అధ్యక్షుడు దొంతి యాతి మహర్షి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, గౌరవ అధ్యక్షుడు సర్జన్ రమేష్, రామంచి శ్రీనివాస్, వహీద్ ఆలీ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.రెండు దశాబ్దాలుగా సేవలుచిదురాల రవీందర్ గోదావరిఖనిలోని శ్రీ లక్ష్మీ ఆయుర్వేద నిలయం ద్వారా 20 ఏళ్లుగా ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రకృతి సిద్ధమైన మూలికలు, ఆయుర్వేద విధానాలపై అవగాహనతో వైద్య సేవలను కొనసాగిస్తున్నారు. పారంపర్య వైద్య పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయడంతోపాటు ఆయుర్వేద విధానాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.తన సేవలను గుర్తించి పురస్కారంతో సత్కరించిన మహాసభ నిర్వాహకులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆయుర్వేద వైద్య సేవలను మరింత విస్తరించి ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేస్తానని చెప్పారు.



గణవేణి నందిని మల్లేష్ యాదవ్‌ను పరామర్శించిన దావ వసంత సురేష్

మల్లాపూర్, ప్రభాతవార్త: ఉప సర్పంచ్‌ల ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, రేగుంట గ్రామ ఉప సర్పంచ్ గణవేణి నందిని మల్లేష్ యాదవ్ మామ గణవేణి మల్లయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ఆదివారం రేగుంటలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లయ్య మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రేగుంట సర్పంచ్, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రఘుకు మాతృవియోగం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు తల్లి అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల పట్టణ నాయకుడు సమీండ్ల శ్రీనివాస్ లు ఆదివారం డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించారు. డాక్టర్ రఘు మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లిక్కర్ వ్యాపారానికి అక్రమ టెండర్

మల్లాపూర్ ప్రభాతవార్త : గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో వీడీసీలు చేస్తున్న అక్రమ కార్యకలాపాలకు అంతే లేకుండా పోయింది. వేంపల్లి గ్రామంలో అక్రమ టెండర్లు వేయొద్దని గతంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశాడు. కానీ జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన గాని అధికారుల ఆదేశాలు తమకు పట్టవ్ అంటూ గ్రామ నడి ఒడ్డున లిక్కర్ వ్యాపారానికి అక్రమంగా టెండర్ నిర్వహించారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ వేలంలో గ్రామానికి చెందిన మహిళ గ్రామంలో అక్రమంగా టెండర్లు వేయొద్దని వారితో వాగ్వివాదానికి దిగిన వీడియో వైరల్ గా మారింది. ఇంత జరుగుతున్న అధికారులు వీడిసి ఆగడాలపై అడ్డుకట్ట వేస్తారా లేక పక్కనే ఉంటూ ప్రోత్సహిస్తారో చూడాలి మరి.



ఏకగ్రీవంగా యాదవ మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:

అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జూలపల్లి మండల యాదవ మహాసభ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు గంట రాములు యాదవ్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో యాదవ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.సంఘంలో ఐక్యతను పెంపొందిస్తూ విద్య, ఉద్యోగాలు, సామాజిక అభివృద్ధి, యాదవుల హక్కుల సాధన కోసం సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.యువతను సంఘటితం చేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.జూలపల్లి మండల యాదవ మహాసభ నూతన కార్యవర్గం: యాదవ సంఘం మండల అధ్యక్షులుగా పోలవేణి వీరయ్య, ఉపాధ్యక్షులుగా దారవేని సురేందర్, వేల్పుల రామ్మూర్తి, కత్తెర్ల రాయమల్లు, దాడి నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా కొమ్మ రాజేశం ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా వేల్పుల ఓదెలు,మెండే హరీష్,బూస రాములు,ట్రెజరర్‌గా దాడి మనోహర్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా మెండే ఓదెలు,పంబాల సాగర్, తమ్మనవేణి సదయ్య లను ఎన్నుకున్నారు.అలాగే జూలపల్లి మండల యూత్ అధ్యక్షులుగా కొమ్మ సతీష్, ఉపాధ్యక్షులుగా వేల్పుల గట్టయ్య, రేశవేని నరేందర్,ప్రధాన కార్యదర్శిగా ఆవుల సంతోష్ యాదవ్, కార్యదర్శిగా మారం మల్లేశం,ట్రెజరర్‌గా కాల్వ లవన్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కత్తెర్ల తిరుపతి యాదవ్,వేల్పుల మధు యాదవ్ లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని యాదవ కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. సంఘాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.



మెట్‌పల్లి వార్త

యూత్ సభ్యులకు టీషర్టు పంపిణీ



మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండల కేంద్రంలో 11వ వార్డులోని వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్ ఆదివారం శివసేన యూత్ సభ్యులకు వినాయక చవితి పండగ సందర్భంగా టీషర్టు పంపిణీ చేశారు. మతాలకు అతీతంగా టీషర్టు పంపిణీ చేయడంపై మహమ్మద్ షబ్బీర్ ను వార్డు ప్రజలు అభినందించారు. అనంతరం యూత్ సభ్యులు షబ్బీర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివసేన యూత్ అధ్యక్షులు పెంద్రం రాజేష్,మాజీ అధ్యక్షులు ఎల్ల నవీన్, ఉపాధ్యక్షుడు పల్లికొండ వినోద్,నెల్లి సుధాకర్, ఎగుర్ల మహేష్, కోటగిరి హరిచరణ్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకుల పంపిణీ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త : చైతన్య నగర్ ఆర్యవైశ్య వాడకట్టు 1వ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులకు మట్టి వినాయక విగ్రహాలతో పాటు వినాయకుని పూజకు అవసరమైన పూజా సామగ్రిని పంపిణీ చేశారు. పొట్లకాయ, సీతాఫలం, ఓనగాయ, ఎలిక్కాయ తదితర పూజా సామగ్రిని పొట్లాల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పుల్లూరి నవీన్ కుమార్, కోశాధికారి నరేంద్రుల రవికుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, పుల్లూరి రాములు, కంభంపాటి శంకర్, లక్ష్మణ్, మంత్రి పవన్, ఎలిమి వెంకట రాములు, ఎనిమి సాంబయ్య, పుల్లూరి శ్రీనివాస్, పుల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోతలు ఎత్తివేయాలని రైతుల ధర్నా

మల్లాపూర్, ప్రభాతవార్త: కరెంట్ కోతలు ఎత్తివేసి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ రహదారిపై ఆదివారం రైతులు ధర్నా నిర్వహించారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో విద్యుత్ కోతలతో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరంతర విద్యుత్ అందించాల్సి ఉండగా, సమయపాలన లేకుండా కోతలు విధిస్తున్నారని రైతులు ఆరోపించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సమస్యను పరిష్కరించేందుకు సరైన సిబ్బంది అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు వెంటనే ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని రైతులు హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు రాజన్న, మహేష్‌రెడ్డి, రాజారెడ్డి, రమేష్‌రెడ్డి, లక్ష్మణ్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, జీవన్, జలపతి, మహిపాల్, భూమారెడ్డితో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు సుర దేవరాజు అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వార్డు అధ్యక్షులు , బి ఎల్ వో లతో పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్న లక్ష్యంతో పార్టీలో ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు మ్యాక్ అసెంబ్లీ అని పెట్టి చిల్లరగా మాట్లాడుతున్నారని ప్రజలు ఛీ కొడుతున్న వారికి బుద్ధి రావట్లేదని అన్నారు. కేంద్రంలో దళితులు నాయకుడు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మీటింగ్ పెట్టిన చోట బిజెపి అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేస్తే తెలంగాణలో కాంగ్రెస్ దళిత నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర నిరసన తెలియజేస్తే, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు దళితులను అవమానపరుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా సవరణ అనేది రాబోయే ఎన్నికల్లో భవిష్యత్తును నిర్ణయించే ఓట్లే కీలకమని అక్టోబర్ వరకు గడువు ఉంది అని అన్నారు. తక్కువ సమయంలో నోటీసులు అందుకున్న ఓటర్ ను ఆ ఫామ్ లో నింపి ఇచ్చారా లేదా



అని తెలుసుకోవాలని మన సిరిసిల్ల పట్టణంలో 39 వార్డులు ఉన్నాయి, ప్రతి వార్డు అధ్యక్షుడికి ఇది ఒక బాధ్యతగా తీసుకొని మీ వార్డులో ఉన్న ప్రతి పోలింగ్ బూతుపై పూర్తి పట్టు ఉండాలన్నారు . సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని రెట్టింపుగా బలోపేతం చేసే బాధ్యత మనపై ఉందని మీరందరూ కలిసికట్టుగా బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, ప్రధాన కార్యదర్శులు నీలి రవీందర్, నేదురు లక్ష్మణ్, వెంగళ అశోక్, ఉపాధ్యక్షులు వెంకటేశం , కార్యదర్శి రమేష్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, నాయకులు వెంగళ లక్ష్మీ నరసయ్య కంసాల మల్లేశం , నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా ఆర్. కృష్ణయ్య జయంతి వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త: ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ ఉద్యమ నేత, బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆర్. కృష్ణయ్య జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీసీ జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి కృష్ణయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడుగురాల సురేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీల హక్కులు, సంక్షేమం కోసం ఆర్. కృష్ణయ్య చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బీసీ వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన ఎన్నో ఏళ్లుగా ఉద్యమించారని కొనియాడారు. బీసీల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో, వారి హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఆర్. కృష్ణయ్య కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. బీసీ వర్గాల ఐక్యతతోనే సామాజిక, రాజకీయ ప్రాతినిధ్యం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మల లక్ష్మణ్, అంజాగౌడ్‌తో పాటు పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలములోని కందికట్కూరు గ్రామానికి చెందిన దొమ్మాటి నరసయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ఆదివారం పరామర్శించారు. నరసయ్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దేవయ్య నరసయ్య కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మృతుడు నరసయ్య టీడీపీలో సీనియర్ నాయకుడిగా పనిచేశారు. పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. నరసయ్య మృతి పార్టీకి తీరని లోటని సుద్దాల దేవయ్య పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్, నాయకులు దామెర సత్యం, నరేందర్ రెడ్డి, ఎల్లోజీ, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీల బలోపేతానికి నిర్ణయం సరైనదే



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : గ్రామపంచాయతీలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదని ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు ఆదివారం పేర్కొన్నారు. పంచాయతీలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించేం దుకు పంచాయతీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సంబంధిత శాఖ మంత్రులకు సర్పంచ్ మామిడి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

నవరాత్రుల్లో శాంతిభద్రతలకు సహకరించాలి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త : గణేష్ నవరాత్రుల సందర్భంగా మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై ఉపేంద్ర చారి సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలన్నారు. విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనుమతి లేని లౌడ్‌స్పీకర్ల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

మట్టి వినాయకుల పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భారత్ గ్యాస్ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు శర్మ, రమేష్, బాలయ్య, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త





విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. ఖిసేవా సంకల్ప అభియాన్‌ఖిలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే విమోచన దినాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకు లు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, బర్కం లక్ష్మి, శీలం రాజు, దుమాల శ్రీకాంత్, కౌన్సిలర్లు కొండ నరేష్, ఉరవకొండ రాజు, మెరుగు శ్రీనివాస్, వంగల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో కేడీసీఎంఎస్ ప్రొప్రైటర్ ప్రణయ్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్



మోర లక్ష్మీరాజం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోల్లి రామ్మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, సర్ కో ఆర్డినేటర్ జలగం ప్రవీణ్, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులు సద్దరోజు, బోడపట్ల పద్మ, రెడ్డి కీర్తన నాయకులు మచ్చ శ్రీనివాస్, పెద్దూరు తిరుపతి, బండి జగన్, కడారి నవీన్ రెడ్డి, రాపల్లి ఆనందం, పవన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మట్టి గణపతులను కాలనీవాసులకు పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె డి సి ఎం ఎస్ ప్రోపరేటర్ ప్రణయ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..



పేదలకు అండగా కాంగ్రెస్..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తంగళ్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ధర్మపురి వార్త





పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు ఆధ్వర్యంలో ధర్మపురిలో నిర్వహించిన ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి నష్టం కలుగుతుందని తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ హితంగా వినాయక చవితిని జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సదాకర్,బీజేపీ నాయకులు గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్, బొగ రవికుమార్, కస్తూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

IIవ వార్డులో మట్టి గణపతుల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ప్రతి ఇంటికీ మట్టి గణపతి విగ్రహాలను వార్డ్ కౌన్సిలర్ జక్కు పద్మ తన భర్త, దేవస్థానం మాజీ



చైర్మన్ జక్కు రవీందర్‌తో కలిసి పంపిణీ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రారంభమైన విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు

మంగళహారతులతో విశ్వకర్మ భగవానుడి ఊరేగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త: గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 17వ తేదీ వరకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో భాగంగా మహిళలు మంగళహారతులతో పాల్గొనగా, విశ్వకర్మ భగవానుడి చెక్క విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి సంఘ సభ్యులు ఊరేగింపుగా విశ్వబ్రాహ్మణ సంఘ భవనం వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పొలకల రాజ గణేష్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మండప పూజ, సుదర్శన హోమం, మంగళవారం విశ్వకర్మ వ్రతం, బుధవారం శచీదేవి కుంకుమార్చన, గురువారం విశ్వకర్మ పతాక ఆవిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.విశ్వకర్మ బ్రహ్మోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి మహిళలు, యువతీ యువకులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. దీంతో గొల్లపల్లి పట్టణంలో భక్తి వాతావరణం నెలకొంది.



విద్యార్థులకు

పౌష్టిక ఆహారమే లక్ష్యం

త్వరలో ప్రారంభం కానున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్

విద్యార్థులకు రోజూకా వెరైటీ టిఫిన్

రోజు తప్పి మరోక రోజు పాలు

49,025 మంది విద్యార్థులకు లబ్ధి

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ లో భాగంగా కరీంనగర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవంలో తెలంగాణ రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌ను పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి లభించిన విశేష స్పందనతో మధిర, మంథని, మంచిర్యాల ప్రాంతాల్లో కూడా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా కరీంనగర్ లో మరో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సిద్ధం చేశారు. కరీంనగర్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ తదితర నియోజకవర్గంలోని దాదాపు 17 మండలాల పరిధిలో 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 49,025 మంది విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తారు. విద్యార్థులకు సమతుల్యమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సహకారంతో రూపొందించిన మెనూను అమలు చేయనున్నారు. ప్రతి సోమవారం ఇడ్లీ, సాంబార్: మంగళవారం పూరి, ఆలు కుర్మా: బుధవారం దోష, చెట్నీ: గురువారం ఉప్మా, చెట్నీ: శుక్రవారం మిల్లెట్ ఇడ్లీ, సాంబార్: శనివారం: మైసూర్ బోండా, చట్నీ అందించనున్నారు. ప్రతిరోజు ఒక వెరైటీ టిఫిన్ ఉంటుంది. విద్యార్థులకు రోజు విడిచి రోజు పాలు కూడా అందిస్తారు. విద్యార్థులకు ఉదయం పూట పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపడేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయనున్నారు. విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా చదువుపై దృష్టి సారించేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా ఉంది.

పంచాయతీ రాజ్ శాఖ

ఉద్యోగి విశిష్ట చొరవ

స్థానికులకు మట్టి గణేశుడి విగ్రహాల పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త మట్టి విగ్రహాలనే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశంతో పంచాయతీ రాజ్ శాఖ ఎండి నయీముద్దీన్ గణేశ చతుర్థి సందర్భంగా స్థానికులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.గతంలో మిషన్ భగీరథ విభాగంలో సేవలు అందించిన ఆయన,ప్రస్తుతం హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ శాఖలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పండుగల వేళ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల జరిగే నీటి కాలుష్యాన్ని అరికట్టాలని,ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనే ఉద్దేశంతో ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలోని మొత్తం 40 మందికి స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేసి,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజ హితం కోసం ఆయన చేసిన ఈ వినూత్న ప్రయత్నాన్ని, చూపిన పర్యావరణ స్పృహను స్థానికులు,అధికారులు అభినందించారు.



జగిత్యాల వార్త





సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో పేరెంట్స్ డే

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కౌన్సిలింగ్ కా ర్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు గ్రాండ్ పేరెంట్స్ ను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వారి సంఘ ప్రతినిధులు, వారి మనుమలు, మనుమరాళ్లు పట్టు శాలువాలు, కానుకల తో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో టాస్క రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం. డి. యాకుబ్, కే. సత్య నారాయణ, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్ల గంగాధర్, కరుణ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

పద్మ చక్ర అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే సన్మానం



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: సామాజిక సేవల్లో విశేష కృషి చేస్తూ ప్రతిష్టాత్మక ఖిపద్మ చక్రఖి అవార్డు అందుకున్న జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన ఎల్లాల సరిత, గోపాల్ రెడ్డి దంపతులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.ఆదివారం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించి,పూలమొక్కను అందించి ప్రత్యేకంగా అభినందించారు.సరిత,గోపాల్ రెడ్డి దంపతులు శ్రీ లలిత ఆల్టర్నేటివ్ థెరపీ సెంటర్ ద్వారా ఎటువంటి మందులు లేకుండానే ప్రత్యామ్నాయ వైద్య విధానంతో ప్రజలకు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని అందిస్తున్నారు. వీరు చేస్తున్న ఈ సామాజిక సేవలకు గాను ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రులు బాబు మోహన్, వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంల చేతుల మీదుగా ఖిపద్మ చక్రఖి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోరపల్లిలో వైభవంగా మారెమ్మ తల్లి తీర్థాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి తీర్థోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి.గ్రామం సుభిక్షంగా ఉండాలని,పాడిపంటలు చల్లగా వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులంతా కలిసికట్టుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామానికి ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,ఉప సర్పంచ్ ఆగునూరి గంగారాజం,మాజీ సర్పంచ్ బోల్లే గంగారాం,మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ భూమారెడ్డితో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి..

అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త; సర్ ప్రక్రియను అధికారులు సిబ్బంది పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒక్క అనర్హుడికి చోటు లేకుండా.. ఒక్క అర్హుడి పేరు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాను దోషరహితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ 2026) ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలనలో ఏమాత్రం పొరపాట్లకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.ఓటర్ల జాబితాలో గుర్తించిన వ్యత్యాసాలు, అన్‌మ్యాప్డ్ ఓట్లు, ఇతర మార్పులకు సంబంధించి సంబంధిత ఓటర్లకు అవసరమైన నోటీసులను వెంటనే అందజేయాలని తీలివీలను ఆదేశించారు. నోటీసుల అనంతరం చేపట్టే క్షేత్రస్థాయి విచారణలను పారదర్శకంగా నిర్వహించి, సంబంధిత నివేదికలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. జిల్లాలో రెండు లక్షల 70 వేల మందికి దరఖాస్తులు అందించాల్సి ఉండగారు 2,24,263 మంది ఓటర్లకు నోటీసులు అందించామని తెలిపారు.. దాదాపు లక్ష మంది వరకు నోటీసులకు సమాధానాలు ఇచ్చినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును నిర్ధారించుకునేందుకు ఎన్నికల సంఘం గమనిక లో సూచించిన గుర్తింపు కార్డులను అధికారులకు సమర్పించాలన్నారు.

దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు

కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం6, ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు లేదా ఆక్షేపణలకు ఫారం7, పేరు, చిరునామా తదితర వివరాల మార్పులు, సవరణలకు ఫారం8 ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించి, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రచార దినాల్లో స్వీకరించిన దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులు, అభ్యర్థనలు, సవరణలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు.

బీఎల్ఓల పనిపై క్రాస్ వెరిఫికేషన్

బీఎల్ఓ, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ తీలివీలు నిర్వహించిన పనులను క్రాస్ వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, అన్‌మ్యాప్డ్ ఓట్ల గుర్తింపు, నోటీసుల జారీ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి దశలోనూ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం లేదా నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఓటరూ జాబితాను పరిశీలించుకోవాలి

ఓటర్ల జాబితా సవరణలో అధికారుల పాత్రతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. 18 ఏళ్ల నిండిన అర్హులైన యువతతో పాటు ప్రతి ఓటరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని కోరారు. పేరు, చిరునామా, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే ఎన్నికల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు.కొత్తగా ఓటరు నమోదుకు ఫారం6, పేరు తొలగింపు లేదా ఆక్షేపణలకు ఫారం7, వివరాల మార్పులు, సవరణలకు ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులను సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండటం.. అనర్హుల పేర్లు తొలగించడం.. నమోదైన వివరాల్లో తప్పులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ప్రక్రియ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే దోషరహిత, పారదర్శక ఓటర్ల జాబితా సాధ్యమవుతుందని, అందుకు ఓటర్లు కూడా తమ వివరాలను పరిశీలించుకుని సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇదే స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

డాక్టరేట్ సాధించిన రమేష్‌కు సన్మానం



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూరు మండల పరిధిలోని శంషాబాద్ గ్రామానికి చెందిన గట్టు రమేష్ గౌడ్ మెడికల్ ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ పట్టాను ఇటీవల గవర్నర్ చేతుల అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో గట్టు రమేష్ గౌడ్‌ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టి అభినందించారు. అలాగే గట్టు రమేష్ గౌడ్ తల్లిదండ్రులు గట్టు లక్ష్మి-ఎల్లయ్య గౌడ్ దంపతుల కుమారుడు ఉన్నత విద్యలో రాణించి డాక్టరేట్ సాధించడం గొప్ప విషయమన్నారు. రమేష్ గౌడ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి, వైద్యరంగానికి ఎంతో సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాల రాములు గౌడ్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు సుడగోని వీరస్వామి గౌడ్, గట్టుదుద్దెనపల్లి గౌడ సంఘం అధ్యక్షులు రాజయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా గసిగంటి సంపత్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గసికంటి సంపత్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పల్లె మీద బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, జిల్లా కార్యదర్శి కనకం కుమార్, బండి మల్లేశం, ఉప సర్పంచ్ మాతంగి సహదేవ్, మండల కాంగ్రెస్ నాయకులు రెడ్డపాక కుమార్, సుభాష్, సాగర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పెరిక సంఘం అధ్యక్షులుగా మీస రాజు



తిమ్మాపూర్, ప్రభాత వార్త : తిమ్మాపూర్ గ్రామ పురగిరి క్షత్రియ పెరుక సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మీస రాజు, ఉపాధ్యక్షుడిగా దుండే మోహన్, క్యాషియర్‌గా మదన రాజకుమార్, జనరల్ సెక్రటరీగా అర్సం సిద్దు ప్రకాష్, మీడియా రిప్రజెంటేటివ్‌గా దుండే వీరశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. తన అధ్యక్ష పదవికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మోగిన ఒగ్గు డోళ్లు మార్మోగిన గణపతికి ఘన స్వాగతం

ప్రభాతవార్త కోనరావు పేట

కోనరావుపేట మండలం కేంద్రంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగాప్రారంభమయ్యాయి. గ్రామ యువత ఉత్సాహంతో గణనాథుడికి ఘనంగా స్వాగతం పలికారు. ఆర్ఆర్ యూత్ ఆధ్వర్యంలో నూతన వినాయక విగ్రహాన్ని సంప్రదాయ ఒగ్గు కళాకారుల డోలు చప్పుళ్లు, తాళాల వాయిద్యాల నడుమ, యువకుల కేరింతలు, నృత్యాలతో గ్రామ పురవీధుల గుండా భారీ ఊరేగింపు నిర్వహించారు.ఒగ్గు కళాకారుల విన్యాసాలు, యువకుల సందడితో గ్రామమంతా పండగ వాతావరణం నెలకొంది. భక్తుల జయజయధ్వానాల మధ్య గణపతి విగ్రహాన్ని మండపంలోకి తీసుకువచ్చారూ.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

జాతీయ లోక్ అదాలత్‌లో 4,268 కేసుల పరిష్కారం సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. 12 సెప్టెంబర్ 2026న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 4,268 కేసులు పరిష్కరించబడ్డాయని సీపీ గౌష్ ఆలం.తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌కు ముందు నిర్వహించిన ప్రీనేషనల్ లోక్ అదాలత్ ప్రక్రియలో 374 కేసులు, 12.09.2026న జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 77 ఎఫ్ ఐ ఆర్ కేసులు పరిష్కరించబడ్డాయి. దీంతో మొత్తం 451 ఎఫ్ ఐ ఆర్ కేసులు పరిష్కారమయ్యాయి. అదేవిధంగా, వాహన ప్రమాదాలు /ఇతర సంబంధిత కేసులకు సంబంధించిన 1,019 కేసులు, మోటార్ వెహికల్ కేసులు 2,798 పరిష్కరించబడ్డాయి. మొత్తంగా 4,268 కేసులకు పరిష్కారం లభించింది. సైబర్ నేరాల కేసుల పరిష్కారం జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియలో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన 29 ఎఫ్ ఐ ఆర్ కేసులు, 5 నాన్‌ఎఫ్ ఐ ఆర్ కేసులు కూడా పరిష్కరించబడ్డాయని జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి సహకరించిన న్యాయ వ్యవస్థ, పోలీస్ అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అభినందనలు తెలిపింది. కేసులను సకాలంలో పరిష్కరించేందుకు పోలీస్ శాఖ తరఫున నిరంతరం సమన్వయంతో చర్యలు కొనసాగుతాయని సీపీ గౌష్ ఆలం తెలిపారు.



ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలి

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త: సరసమైన ధరలలో ప్రజలకు అవసరమైన, నాణ్యమైన మందులను అందించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరంలోని జ్యోతినగర్ పాత డీఐజీ బిల్డింగ్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతినగర్ ఫార్మసీని ఆయన ప్రారంభించారు. స్థానికులకు అత్యవసర సమయాల్లో అన్ని రకాల మందులు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా, హోమ్ డెలివరీ సదుపాయాన్ని కూడా కల్పించడం అభినందనీయమని అన్నారు. ఫార్మసీ నిర్వాహకులకు ఆయన తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ లు, ఫార్మసీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

కాలోజి నంది అవార్డుకు స్పందన ఎంపిక...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాది ఉల్లాల స్పందన ప్రతిష్ఠాత్మక కాళోజి నంది అవార్డుకు ఎంపికయ్యారు. కాళోజి తెలంగాణ మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని శనివారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తంగిరాల మాధవి దేవి చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నట్లు ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అసోసియేషన్ అధ్యక్షురాలు పెద్ది రాగిణి రాజ్, బార్ కౌన్సిల్ సభ్యులు సహోదర రెడ్డి, భానుచంద్రిక, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొని స్పందనను అభినందించారు.



త్వరలో దళితబంధు నిధులు విడుదల చేస్తాం.. కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్

దళితులకు న్యాయం చేసే పార్టీ.. కాంగ్రెస్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో అంబేద్కర్ కలలు కన్న అణగారిన ప్రజల అభ్యున్నతికి నూటికి నూరు శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి దళితుల అభ్యున్నతి కోసం దళితబంధు పథకాన్ని దళితులకు అందించామని, రెండోవ దశలో రావాల్సిన నిధులు కొద్ది రోజుల్లో విడుదల చేసి ప్రక్రియ ప్రారంభిస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ ఆదివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో సంచలన ప్రకటన చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని పైలేట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని అమలు చేయడం వల్ల ఈ నియోజకవర్గంలో దళితులు ఎంతో ఉన్నతికి ఎదిగారని, ఇంక కొంతమంది ఎదగవల్సి ఉందని, ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి దళితబంధు రెండోవ విడుత నిధులు అందిస్తామన్నారు. మాదిగల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, హుజురాబాద్ కాంగ్రెస్ నేత ఓడితల ప్రణవ్‌బాబు, నియోజకవర్గ దళిత సంఘాల నేతలు అశేషంగా తరలివచ్చారు. దళితజాతి అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిత్యం కృషి చేస్తుందని ఎస్సి వర్గీకరణ కోసం ఏ పార్టీ చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసి చూపించారన్నారు. దళిత స్పీకర్‌గా ఉన్న వ్యక్తిపై వ్యక్తిగత దూషనల తర్వాత దళితులు పాదంమోపిన స్థలాన్ని బిఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లతో శుద్ది చేయడం వారి అణగారిక, వారి అహంకార జీవితానికి దర్పణం అన్నారు. గత ప్రభుత్వంలో అనాడు ఎన్నికల సమయంలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకం లబ్దిదారులకు పూర్తి స్థాయిలో ఇవ్వకుండా వారిని ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారని ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వానికి కావల్సింది దళితుల సమగ్ర అభివృద్దేనని ఓడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లతో సంబంధం లేకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత 8వేల పైచిలుకు ఉన్న దళితబంధు లబ్దిదా రులను 2025లో గ్రౌండింగ్ ప్రక్రియను 5వేల వరకు తీసుకు వచ్చామని, వాటిని ఆపాలని ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రభుత్వం నిధుల విడుదలకు సిద్దంగా ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో



దళితబంధు పథకాన్ని సంపూర్ణంగా అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలుపుదామని ప్రణవ్‌బాబు తేల్చిచెప్పారు.

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ దళిత సమాజం అభివృద్ది చెందితేనే..

ప్రజాస్వామ్యానికి మనుగడ కొనసాగుతుందని, దీనితో రాజకీయ పార్టీలు వారి వారి పబ్బం గడుపుకుంటారని, కొన్ని రాజకీయ పార్టీలు దళితబంధు పథకాన్ని ఓటు బ్యాంకు రాజకీయల కోసం ముడిపెట్టడం బాధకల్గించిందన్నారు. ఈ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అర్హులైన దళితులందరికి ఈ పథకం వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును ఓడితల ప్రణవ్‌బాబు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, ఎస్సి సెల్ అధ్యక్షులు దొడ్డె భాస్కర్, లచ్చన్న, సుంకరి రమేష్, సాయిని రవి, పొనగంటి మల్లయ్య, మొలుగూరి సదయ్య, దళిత సంఘాల నాయకులు మేకల రవీందర్, రాచమల్ల అనిల్, మోరే ప్రవీణ్, సరిగొమ్ముల విజయ్, రాం చంద్రమౌళి, వడ్లూరి ప్రవీణ్‌లతో పాటు దళిత సంఘాల నాయకులు, దళితులు, ఎంఎంఎస్ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, లబ్దిదారులు పలువురు పాల్గొన్నారు.



ఎంఈఫ్ కార్యవర్గాల నియామకం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గంలోని మాదిగ ఉద్యోగుల సమాఖ్య కార్యవర్గాలను ఎంపిక చేసినట్లు ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ మెంబర్ తాండ్ర నర్సన్న అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ ఎంఈఎఫ్ సదస్సు డాక్టర్ తడికమళ్ళ శేఖర్ అధ్యక్షతన జరిగింది. మాదిగ ఉద్యోగులను సమీకరించి జాతిని చైతన్యం చేయడం కోసం ఉద్యోగుల నిర్మాణ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా గ్రామాలలో తిరిగి పని చేయడానికి ఉద్యోగులను గుర్తించామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా గొర్రె చిరంజీవి, కో కన్వీనర్లుగా చల్లూరు రాజయ్య, బండ మోహన్, అంబాల రవీందర్, హుజురాబాద్ మండల కన్వీనర్ గా రొంటాల సుమన్, కో కన్వీనర్లుగా రుద్రారపు కుమార్, ముక్క రాజేందర్, జమ్మికుంట మండల కన్వీనర్ గా గంగారపు రాజయ్య, కో కన్వీనర్ గా పుల్లూరు సంపత్, సైదాపూర్ మండల కన్వీనర్ గా కనకం వెంకటస్వామి, కో కన్వీనర్లు మిడిదొడ్డి సంపత్, దానంపల్లి ఐలయ్య, రుద్రారపు స్వామి, కేశవపట్నం మండల కన్వీనర్ గా పి. కోటి లు ఎంపిక య్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండపాలకు చేరుతున్న గణనాథులు

మల్యాల ,ప్రభాతవార్త; వినాయక చవితి సందర్భంగా మండపాలలో వినాయకులను నెలకొల్పేందుకుగాను మల్యాల ఈసారి పెద్ద ఎత్తున గణనా థులను మండపాలకు తరలిస్తున్నారు, కోరుట్ల, జగిత్యాల పట్టణా లలో తయారు చేసిన భారీ గణేష్ విగ్రహాల ను వాహనాలలో రోడ్డు మార్గాన ఆనంద ఉత్సా హాలతో వినాయక మండపం వేదికల కు తరలిం చడంతో మల్యాల మండలంలో పండ గకు ముందే గణనాథుల సందడి నెలకొంది, గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మండ పాలను రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసుకుం టున్నారు,



ప్రశాంత వాతవారణంలో.. వినాయక నవరాత్రులు జరుపుకోవాలి.. ఎసిపి మాధవి



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: అధ్యాత్మిక చింతన ఎంత ముఖ్యమో.. సామాజిక భద్రత అంత ముఖ్యం. దానికి తోడు ఎక్కడ ప్రాణాప్రాయం జరగకుండా వివాదాలకు తావులేకుండా శాంతిభద్రతల చర్యలలో భాగంగా రాష్ట్ర పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ఈ నెల 14వ తేది సోమవారం నుండి గణేష్ నిమజ్జనం వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతవారణంలో సోదరభావంతో జరుపుకోవాలని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురా బాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో పోలీస్ శాఖ అధికారులు గత వారం పది రోజులుగా ఆయా మండలాల పరిధిలో సంబంధిత మున్సిపల్ చైర్మన్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో మండల కేంద్రాలలో నిమజ్జన ప్రాంతాన్ని గుర్తించడం జరగిందని, దీనికి తోడు సబ్ డివిజన్ పరిదిలోని అన్ని గ్రామాలలో పంచాయితీ పాలకవర్గం, పంచాయితీ కార్యదర్శులు, గ్రామసంబంధిత పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నిర్దేశించిన ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి మంటపం వద్ద ఒకటి, రెండు సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటన్నింటికంటే ముందు పోలీసులు ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎసిపి మాధవి సూచించారు. ప్రతి మంటపం వద్ద ఇసుకతో నింపిన బకెట్లు, సమృద్దిగా నీరు ఉంచుకోవాలన్నారు. డిజె సౌండ్ సిస్టాలు ఏర్పాటు చేయరాదన్నారు. మంటపాల వద్ద రాత్రి వేళల్లో సుమారు ఐదుగురు వ్యక్తులు భద్రతగా ఉండాలని సూచించారు. మంటపాల వద్ద ముఖ్యంగా విద్యుత్ సరఫరా ఏర్పాటులో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని, ఒకే వ్యక్తి చేతుల మీదుగా విద్యుత్ నిర్వాహణ కొనసాగించాలని ఎసిపి మాధవి విజ్ఞప్తి చేసారు. మైక్‌సెట్లు ఉదయం, సాయంత్రం పూజల సమయంలోనే వినియో గించుకోవాలని, పొద్దస్తమానం ఎవరికి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎసిపి విజ్ఞప్తి చేసారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నలుగురు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, పోలీసు ఇబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పెట్రోలింగ్ టీంలు సంచరిస్తాయని ఎసిపి మాధవి వెల్లడించారు. మంటపాల నిర్వాహకులు పోలీసు శాఖకు సంపూర్ణంగా సహకరించాలని మాధవి విజ్ఞప్తి చేసారు. ఆమె వెంట జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్, హుజురాబాద్ పట్టణ సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ శ్రీనివాస్‌లు ఉన్నారు.

హుజూరాబాద్ వార్త



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 199293 విద్యా సంవత్స రం పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న రోజుల్లో అనుభూతులను నెమరువేసుకుని ఆటపాటల తో ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురు వులైన రాజిరెడ్డి, రాజగోపాల్, నర్సింహారెడ్డి, వెంకటేశ్వర చారి,చంద్ర మో హన్, రాజేశంలను పూల మాలలు శాలువాలు మెమొంటోలతో ఘనం గా సత్కరించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేందర్, మహేం దర్, సంపత్‌రావు, జలీల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, వీరేశలింగం, పోచ య్య, ఉమారాణి, స్వరూప, విజయ, ధనలక్ష్మి, విజయ పాల్గొన్నారు.



వాత్సల్య పిల్లల హాస్పిటల్ ప్రారంభం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి శివాలయం ఎదురుగా డాక్టర్ దేవేందర్ రెడ్డి వాత్సల్య పిల్లల హాస్పిటల్ ను ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత వాసులకు చిన్న పిల్లలు అనారోగ్యం బారినపడిన వారు జిల్లా స్థాయి హాస్పిటల్స్ కు వెళ్లకుండా మన జమ్మికుంటలోనే అన్ని రకాల సదుపాయాలతో అందుబాటులోకి రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్,ఇంద్రసేనారెడ్డి పలువు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలోనీ 8వ వార్డులో నివాసం ఉండే గుల్లి సంపత్ గత నెల రోజుల క్రితం రైల్ ఆక్సిడెంట్ లో మృతి చెందగా మృతుడు గుల్లి సంపత్ తో కలసి చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 199192 బ్యాచ్ మిత్రులు ఆదివారం గుల్లి సంపత్ ఇంటికి వెళ్లి భార్యా పిల్లలకు ఆర్థిక సహాయం ఇంటి సామాన్లు బియ్యం అందజేశారు.గుల్లి సంపత్ చిత్రపటానికి పూల మూలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మోలుగూరి సదయ్య, గోపు తిరుపతి, నాగపురి శ్రీనివాస్, గుండా రాజేంద్రప్రసాద్, ఆళ్ల మాధవరెడ్డి, నాగుర్ల ఆగయ్య, దేవునూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



రసాయన విగ్రహాలను వీడి మట్టి వినాయకుడి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలి

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.. మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త: రసాయన విగ్రహాలను వీడి మట్టి వినాయకుడి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి నియోజకవర్గ ప్రజలకు మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేసి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకే రసాయనాలతో తయారయ్యే విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించేందుకే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ



రావుతో పాటు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్స్ నర్సింగ్, అక్కేపల్లి సుజాత క్రాంతి కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రుత్సవాలు శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో మండపాల నిర్వాహకులు పాటించాల్సిన భద్రతా చర్యలపై ఆయన ఆదేశాలు జారీ చేశారు. వివాద స్థలాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ఆన్‌లైన్ ద్వారా విగ్రహ ప్రతిష్ఠాపన



వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైరింగ్ ఉపయోగించాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల రాకపోకలకు, ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను స్పష్టంగా ఉంచాలని కోరారు. డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాలంటీర్లను నియమించి పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం క్రమబద్ధంగా సాగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసు శాఖకు అందరూ సహకరించి, ఎలాంటి మతపరమైన విభేదాలకు తావు లేకుండా సోదరభావంతో పండగలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుల పంపిణీ చేసిన ఎస్ఐ

ఓదెల, ప్రభాతవార్త: సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఓదెలలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోత్కపల్లి ఎస్.ఐ. సనత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకులను వినియోగించాలని, ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లకు బదులుగా స్టీల్ వస్తువులు, ప్లాస్టిక్ విస్తర్లకు బదులుగా అరటి, మోదుగు ఆకులు, స్టీల్ ప్లేట్లు ఉపయోగించాలని అలాగే డీజే సౌండ్స్, బాణాసంచాను నివారించి తక్కువ ధ్వనితో భజనలు నిర్వహించాలని, పూజా సామగ్రి కోసం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లకు బదులుగా స్టీల్, వెదురు బుట్టలను వినియోగించాలని ఎస్సై సనత్ రెడ్డి కోరారు. పర్యావరణహితంగా, పరిశుభ్రత పాటిస్తూ వినాయక నవరాత్రులు నిర్వహించే మండపాల నిర్వాహకులను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతిథులచే సత్కరించనున్నట్లు తెలిపారు ఓదెల మండలం పర్యావరణహిత వినాయక చవితికి ఆదర్శంగా నిలవాలని డాక్టర్ భీష్మాచారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, క్యాతం మల్లేశం, డాక్టర్ వేణు, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, మేరుగు సారంగం, సంతోష్, తుమ్మ మధుకర్, నవీన్, కానుగంటి శంకరయ్య, బ్రాహ్మణపెల్లి రవీంద్రచారి, దేవకి తదితరులు పాల్గొన్నారు.





గణపతి మండపానికి ఆర్థిక సాయం

జూలపల్లి,ప్రభాతవార్త: తేలుకుంట గ్రామంలోని బస్టాండ్ తీగలవాడలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో నిర్మించనున్న గణపతి మండపానికి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాంపల్లి స్వామి రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు యువత చేపట్టిన కార్యక్రమానికి తనవంతు సహకారంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించినట్లు స్వామన్న తెలిపారు.యువత ఐక్యతతో, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ యూత్ సభ్యులు నాంపల్లి స్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మండపం నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఆయన సేవలను అభినందించారు.



రాధక్కకు మాజీ మావోయిస్టుల నివాళి

30 ఏళ్ల అజ్ఞాత జీవితంఅనారోగ్యంతో ఇటీవల మృతి

చంద్రన్న ఆధ్వర్యంలో సంతాప స

భారీగా హాజరైన మాజీ మావోయిస్టులు

గోదావరిఖని,ప్రభాతవార్త: నాటి పీపుల్స్‌వార్ నుంచి ప్రస్తుత మావోయిస్టు ఉద్యమం వరకు సుమారు మూడు దశాబ్దాల పాటు అజ్ఞాతంలో పనిచేసిన మాజీ మావోయిస్టు రాధక్క అలియాస్ కుర్మంగ మోతేబాయి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం సంతాప సభ నిర్వహించారు. ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె సహచరుడు, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ నాయకుడు చంద్రన్న అలియాస్ పుల్లూరి ప్రసాద రావు ఆధ్వర్యం వహించారు.ప్రొఫెసర్ కాసీంతో పాటు మాజీ మావోయిస్టు ముల్లా రాజిరెడ్డి, పలువురు మాజీ మావోయిస్టులు, సానుభూతిపరులు, రాధక్క బంధుమిత్రులు, అభిమానులు సభకు హాజరయ్యారు. రాధక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. దీర్ఘకాలం అజ్ఞాత జీవితంలో కొనసాగిన రాధక్క చివరి వరకు ఉద్యమ సహచరులతో సన్నిహితంగా ఉన్నారని పేర్కొన్నారు.రాధక్క మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు పలువురు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ మావోయిస్టులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



జీవనశైలి సమస్యల నియంత్రణకు సమతుల్య ఆహారమే కీలకం

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యంగంపల్లిలో ధన్వి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త: జీవనశైలి సంబంధిత సమస్యల నియంత్రణకు సమతుల్య ఆహారం ఎంతో కీలకమని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ప్రాంతంలో ధన్వి న్యూట్రిషన్ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యతో పాటు సీనియర్ వెల్ నెస్ కోచ్ డీ సౌజన్యరవీందర్ పాల్గొని మాట్లాడారు. మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ పోషకాహారంపై నిపుణుల సలహాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. కేంద్రం నిర్వాహకులు సీనియర్ వెల్ నెస్ కోచ్ డీ సౌజన్య రవీందర్ మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా పోషకాహార మార్గదర్శకత్వం అందించడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత బీ ఎమ్ ఐ చెకప్ నిర్వహించి తగు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పూదరి అనుష మహేందర్, అక్కెపల్లి క్రాంతికుమార్, పూదరి చంద్రశేఖర్, రత్నం, ఈర్ల సురేందర్, తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బొంకూరి రమేష్ కుంబానికి పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లిలోని ఉదయ్‌నగర్ నివాసముండే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించిన బొంకూరి రమేష్ ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఇంజం వెంకటస్వామి ఆదివారం పరామర్శించారు. ముందుగా బొంకూరి రమేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇన్‌ఛార్జి అంబాల రాజేందర్ మాదిగ, కప్పంపల్లి రాములు మాదిగ, శనిగరపు నగేష్, సుంకే సత్యనారాయణ, గసింగంటి కుమార్, నక్క యాదగిరి, చంద్రయ్య, తాండ్ర శంకర్, అంబాల నరేష్ మాదిగ, సిరిసిల్ల శంకర్, పెర్క సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల లక్ష్మణ్ నేత్రదానం తో ఇద్దరి అందులకు చూపులు



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రా నికి చెందిన రాచర్ల లక్ష్మణ్ మృతి అనం తరం కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు రావడంతో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం జరిగింది బంధువు డాక్టర్ వేణు నేత్రదానంపై అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు అంగీకరిం చారు. వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. లక్ష్మణ్ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కల్పించిన భార్య రాచర్ల కొమురమ్మ, కుమారుడు-కోడలు రాజు, సోనీతో పాటు కుమార్తెలు-అల్లుళ్లు లత-తిరుపతి, శ్యామల-గోపాల్, ప్రియాంక తదితర కుటుంబ సభ్యులను సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండ్ర లక్ష్మణ్, ఆర్. సారయ్య, అనిల్ కుమార్, తరుణ్, బెజ్జాల రమేష్, కొండ్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో విద్యుత్ అంతరాయాలకు అంతం లేదా?

ఎడాపెడా కరెంటు కటకటలు.. ప్రతిరోజు పనుల్లో సిబ్బంది అయినా ఆగని అంతరాయాలు కారణమేమిటో



మల్యాల ,ప్రభాతవార్త; మల్యాల మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కొనసాగుతోంది, కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అవస్థలు పడుతున్నారు, వేసవి తలపించే విధంగా ఉక్కపోత ఒక దిక్కు, అడ్డగోలుగా కరెంటు కోతలు మరో దిక్కు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి, పట్టణంలో ప్రతిరోజు ఏదో ఒక పని చేస్తున్నామన్న పేరుతో అధికారికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం , మరోవైపు ఎటువంటి సమాచారం లేకుండా ఆకస్మాత్తుగా సరఫరా తరచూ అంతరాయం కలగడం అందులో రాత్రి వేళలో తరచూ సరఫరా నిలిచిపోవ్వడ మల్యాల లో మామూల యిపోయింది, దీంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, స్థానికంగా ఈమధ్య వినాయక విగ్రహాల తరలింపు సందర్భంగా కూడా అనేకసార్లు విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగుతుంది, అయితే అర్ధరాత్రి వేళలో కరెంటు నిలిచిపోవడమేమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు, అర్ధరాత్రి వేళలో ఆకస్మాత్తు గా సరఫరా నిలిచిపోవడంతో దోమలు ఉక్క పోత భరించలేకపోతున్నామని వారు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు, కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని సిబ్బందికి ఫోన్ చేస్తే కూడా సక్రమంగా లిఫ్ట్ చేయరని వారు ఆరోపిస్తున్నారు, వినాయక విగ్రహాల తరలిస్తున్నరన్న కారణంతో ఇతర పనుల్లో ఉంటూ తరచూ విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నారని కూడా విమర్శలు వస్తున్నాయి, ఇదిలా ఉండగా, విద్యుత్ వినియోగం పెరిగి లోడ్ అధికం కావడం తో జగిత్యాల జిల్లాలో అనధికారికంగా విద్యుత్ కోతలు మొదలయ్యాయని తెలిసింది, దీంతో మల్యాల లో ఇటీవల రెండు రోజులలో గంట సమయం పాటు విద్యుత్ కోతను అమలు చేసినట్లు తెలిసింది, వినాయక చవితికి ముందే కరెంటు సరఫరా అస్తవ్యస్తంగా ఉండగా, నవరాత్రోత్సవాలలో ఇంకా ఎన్ని అవస్థలు భరించాలోనని ప్రజలు విమర్శిస్తున్నారు, అయితే స్థానికంగా జరుగుతున్న అంతరాయాలకు తోడు అనధికారికంగా విధిస్తున్న విద్యుత్ కోతలు కూడా తోడు కావడంతో గృహ వినియోగదారుల ఇక్కట్ల తో పాటు వ్యాపార సంస్థల నిర్వాహకులు కరెంటు కోతలతో తమ వ్యాపారాలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ సిబ్బంది చెట్ల కొమ్మలను తొలగించుట, లైన్లను సరి చేసే పనులు నిరంతరం కొనసాగుతున్నా కూడా ఎప్పుడూ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయానికి అసలు కారణమేంటో వారికే తెలియాలని ప్రజలు అంటున్నారు,



చొప్పదండి రెడ్డి యువజన
సంఘ నూతన కమిటీ ఏకగ్రీవం

పిహెచ్‌డి డాక్టర్ పట్టా పొందిన శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లకు ఘన సన్మానం రెడ్డి యువజన సంఘం అధ్యక్షులుగా గంగారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి రెడ్డి యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం జరిగిన రెడ్డి యువజన సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొత్త గంగారెడ్డి ఉపాధ్యక్షుడిగా గుర్రం రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా గుర్రం చంద్రశేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా సోమ శ్యామ్ సుందర్ రెడ్డి సభ్యులుగా గుర్రం రవితేజ రెడ్డి, గుర్రం సమరసింహారెడ్డి, బద్దం శశిధర్ రెడ్డి, కళ్లెం మురళి కృష్ణా రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, నోముల కౌశిక్ రెడ్డి, లోక వంశీదర్ రెడ్డి, సురుకొంటి చంద్రశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వినర్ గా గుర్రం దీప్తిధర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు గా గెలుపొందిన గుర్రం సుజిత్ రెడ్డిని ,కొత్త సుమలత గంగారెడ్డి, పీహెచ్డీ డాక్టర్ పట్టా పొందిన కళ్లెం శ్రీనివాస్ రెడ్డిలను యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్త గంగారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో రెడ్డి యువజన సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యోగా పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక



మల్యాల, ప్రభాతవార్త : ఈ నెల 11,12 తేదీలలో కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో 14 నుండి 16 సంవత్సరాల విభాగంలో మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టి కమలిని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో తృతీయ స్థానం సాధించి, అక్టోబర్ 3 నుండి రాజస్థాన్ లోని జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస, పి.ఇ.టి. మధులికలు తెలిపారు. ఎంపికైన విద్యార్థి కమలిని ఈ సందర్భంగా అభినందించారు,



పద్మశాలి సంఘం అధ్యక్షునిగా గంగాధర్

మల్యాల, ప్రభాతవార్త మళ్లీ అలా పట్టణంలోని బీసీ కాలనీ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగా కుసుమ గంగాధర్, ఉపాధ్యక్షునిగా గాజుల జయరాములు, అర్కాల చంద్రయ్య, కార్యదర్శిగా వడ్లకొండ కిషన్, జాయింట్ కార్యదర్శిగా మిట్టపల్లి రాజు, కోశాధికారిగా గాజుల అనిల్ తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, నూతన కార్యవర్గాన్ని పద్మశాలి సంఘ నాయకులు అభినందించారు, కార్యక్రమంలో వేముల సంతోష్ ,మిట్టపల్లి దశరథం, కొక్కుల సుధాకర్, బాలే హనుమాన్ల ,భోగ లక్ష్మణ్, జనార్ధన్, రామచంద్రం, రాజశేఖర్, పాల్గొన్నారు.

చెస్టోబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



మల్యాల, ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో నిర్వహించనున్న జాతీయస్థాయి చెస్టోబాల్ పోటీలలో పాల్గొనేందుకు 14 మంది బాలికలు, 14 మంది బాలురను ఎంపిక చేయడం జరిగిందని మల్యాల శ్రీ వాగ్దేవి పాఠశాలల అధినేత పోకల నరేష్ తెలిపారు, ఈ మేరకు ట్రయల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను ఆధారంగా ఎంపిక చేశారని, ఎంపికైన విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లాకు ఉత్తమ ఖ్యాతిని తీసుకురావాలని ఈ సందర్భంగా అభినందించారు,

ఆవోప ఆధ్వర్యంలో
ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంటలో ఆవోప ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి సురక్షితము కాదన ప్రజలంతా మట్టి వినాయకులను పూజించి నిమజ్జనం చేయాలని కోరారు.అందులో భాగంగా ఆదివారం సుమారు 1000 మట్టి వినాయకుల్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కినపల్లి శ్రీనివాస్ కొండ్ల నగేష్ యాద శేఖర్, తాడిశెట్టి సురేష్ ,సాంబయ్య బచ్చు శివన్న బాదం సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ అధ్వర్యంలో భక్తులకు మట్టి వినాయకులు పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ కోశాధికారి కొల్లూరి ఆనందం మాట్లాడుతు ప్రకృతి మన ప్రేమ మట్టి వినాయకులు మన భవిష్యత్తని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాము, డి సి ఎస్ వల్లాల క్రిష్ణహరి, డి ఎస్ టి కొల్లూరి ఆనందం, జె డి టి ఎస్ మహేశుని మల్లేశం, కొల్లూరి జితేందర్ జె డి టి సి, మైక్రో మెంబర్స్ తొడుపునూరి లక్ష్మయ్య, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, పాత శ్రీనివాస్, రాజేష్ పవార్, క్రిష్ణమూర్తి, మురళికృష్ణ, తుకారాం పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత మట్టి వినాయకులను పంపిణీ చేసి వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం గౌరవ అధ్యక్షులు అనుమండ్ల మహేశ్, అధ్యక్షులు అనుమండ్ల సత్యనారాయణ, పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దండె రాజయ్య, పట్టణ పద్మశాలి యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, పద్మశాలి మహిళా విభాగం సభ్యులు మరియు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి కాపు సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామంలో రెడ్డి, కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. గ్రామంలోని సంఘ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెల్మ తిరుపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గాండ్ల విజయ్, కోశాధికారిగా గడ్డం లచ్చిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా మిట్టపల్లి మన్మోహన్ రెడ్డి, కార్యదర్శిగా కళ్లెం జైపాల్ రెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా చుక్క మల్లయ్య, గూడూరు భూమిరెడ్డి, వెల్మ జగన్ రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, కళ్లెం ఆదిత్య రెడ్డిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి, కాపు సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్ శాఖ ప్రత్యేక మార్గదర్శకాలు

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త : గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు సూచించారు. వేములవాడ మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు పలు మార్గదర్శకాలను వెల్లడించారు.

ముఖ్యమైన నియమాలు: మండపాల ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి. సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు (నీరు, ఇసుక), క్యూలైన్లు మరియు 24 గంటలు నలుగురు వాలంటీర్లు ఉండేలా చూసుకోవాలి. **నిషేధాలు:** డీజే లు, రాత్రి 10 దాటితే స్పీకర్లు, టపాసులు పేల్చడం, మద్యం, జూదం, అసభ్యకర నృత్యాలు, ఇతరులపై రంగులు చల్లడం మరియు మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం లేదా ప్లెక్సీలు పెట్టడం పూర్తిగా నిషేధం.

రవాణా అనుమతులు: అత్యవసర వాహనాలకు ఆటంకం లేకుండా మండపాలు వేయాలి. విద్యుత్ శాఖ అనుమతి పత్రంతోనే కనెక్షన్ తీసుకోవాలని విద్యుత్ ఏఈ ప్రవంతి తెలిపారు. **భద్రత:** వాహనాలు, డ్రైవింగ్



లైసెన్సులు సరిగా ఉండాలి. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఏవైనా అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే డయల్ 112కి సమాచారం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, ఫైర్ సిబ్బంది మరియు మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



కాళోజి నంది అవార్డుకు స్పందన ఎంపిక

బోయిన్ పల్లి ప్రభాత వార్త : బార్ అసోసియేషన్ న్యాయవాది శ్రీమతి ఉల్లాల స్పందన ప్రతిష్ఠాత్మక కాళోజి నంది అవార్డుకు ఎంపికయ్యారు. కాళోజి తెలంగాణ మహిళా న్యాయవాదుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని శనివారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తంగిరాల మాధవి దేవి చేతుల మీదుగా స్పందన అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతిభ, సేవా కార్యక్రమాలు, న్యాయ రంగంలో విశిష్ట సేవలను పరిగణనలోకి తీసుకుని మహిళా న్యాయవాదులను ఎంపిక చేయగా, జిల్లా నుంచి ఉల్లాల స్పందన ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, అసోసియేషన్ అధ్యక్షురాలు పెద్ది రాగిణి రాజ్, బార్ కౌన్సిల్ సభ్యులు సహోదర రెడ్డి, భానుచంద్రిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొని స్పందనను అభినందించారు.



చందుర్తి మండలంలో వినాయకుల ఊరేగింపు

చందుర్తి: ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం వినాయక ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో చందుర్తి మండలం లో ప్రతిష్టించేందుకు వినాయక విగ్రహాలను డప్పు చప్పుళ్ళు. డిజె సౌండ్ల తో ఊరేగించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకులను గ్రామంలో ఊరేగించి ప్రతిష్టించేందుకు సిద్ధం చేయగా గ్రామాలలో పండుగ శోభ నెలకొంది. మహిళలు కోలాటలాడుతూ నృత్యాలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు,

సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త తెలంగాణ రాష్ట్రంలో గౌడ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశే ఖర్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాకముందు గౌడ కార్మికుల కు అనేకమైన హామీలను ఇచ్చినది అని తక్షణమే హామీలను గుర్తు చేసుకుంటూ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తక్షణమే గౌడ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, సురేష్ గౌడ్, గణేష్ గౌడ్ ,సురేష్ గౌడ్, శ్రీకర్ గౌడ్ ,శ్రేయస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

పోరాటంలో పాల్గొనని మతోన్మాదులకు మాట్లాడే అర్హత లేదు

బోయిన్ పల్లి ప్రభాత వార్త తెలంగాణలో 1946 సెప్టెంబర్ 11 నుండి 1951 అక్టోబర్ 21 వరకు ఐదేళ్లపాటు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగింది అని సి పి ఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పోరాటం అది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం ప్రజల మధ్య మత ఘర్షణగా చిత్రీకరించింది. బిజెపి, ఆర్ఎస్ఎస్,సెప్టెంబర్ 17న ప్రాధాన్యతను వక్రీకరించి ముస్లింల నుంచి హిందువుల విమోచనం దినంగా దృష్ట చారం చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలు ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ప్రాధాన్యతను యువత ముందు ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తున్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి బ్రిటిష్ ఇండియాకు వెలుపల 565 సంస్థలు ఉన్నాయి. వీటిలో అతిపెద్ద రాజ్యం హైదరాబాద్ సంస్థానం. నిజాం రాజు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలిస్తున్నాడు. తెలంగాణతో పాటు, ప్రస్తుత కర్ణాటక, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలు ఆనాడు హైదరాబాద్ రాజ్యంలో భాగంగా ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగింది సాయుధ రైతాంగ పోరాటం. గ్రామాల్లో భూస్వాములు, జమీందార్లు, దేశముఖ్, జాగిర్దారులు,దోపిడీఅణిచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటమిది. ఆ రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ ప్రజలంతా భూస్వాములకు వెట్టి చాకిరి చేసే పరిస్థితి, భూస్వాముల భూమి దున్నిన తర్వాతనే సొంత భూమి సాగు చేసుకునే పరిస్థితి, అనుకూల సమయంలో భూస్వాముల భూమి దున్ని, విత్తనాలు వేసి ,నాట్లు నాటి ,ఆ తర్వాత తమ భూమిలో అడుగు పెట్టాలి అప్పటికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండేవి కావు ఫలితంగా తమ భూమిలో తగినంత పంట ఉండేది కాదు. తము కట్టవలసిన పన్నులు పోగా తినడానికి మిగిలేది కాదు. భూస్వామికి అప్పుల పాలయ్యవారు. దీనితో వెట్టి చాకిరి చేయవలసింది వచ్చేది. కమ్మరి, కుమ్మరి, మేదరి వంటి వృత్తిదారులు తమ ఉత్పత్తులు ఉచితంగా ఇవ్వాలి. గొర్రెలు, మేకలు వంటివి కూడా ఉచితంగా ఇవ్వవలసిందే. మరోవైపు ప్రభుత్వానికి గొర్రెలు, మేకలు, బర్రెలు, ఎడ్లు అన్న తేడా లేకుండా అన్నింటికీ పన్నులు చెల్లించే పరిస్థితి దాపురించింది ఆ రోజుల్లో. ఇలా ఎట్టి చాకిరికి జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగపోరాటాన్ని ఈరోజు అధికారంలో ఉన్న కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం హిందువుల ముస్లింల పంచాయతీగా చిత్రీకరించి అధికార రాజకీయ లబ్ధి కోసం ప్రజలను, యువతను పక్కదారి పట్టిస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుడుకల గిరిబాబు, గ్రామస్తులు రామంచ ప్రభాకర్, గోల్కొండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త



పర్యావరణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లోని మర్ల పేట గ్రామంలో బోయిన్ పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకులు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. ఆయన నివాసంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని సంతోష్ కుమార్ మట్టి వినాయకులను వారికి వారి టీం సభ్యులతో పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ లో మట్టి వినాయకులు ఎంతో గాను ఉపయోగపడతాయని అందుచేత వారు కొన్ని సంవత్సరాల కాలంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు బత్తిని కమల్ గౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో చవితి వేడుకలు



బోయిన్ పల్లి ప్రభాతవార్త స్వేచ్ఛాయుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయకుని వేడుకలు నిర్వహించుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినాయక చవితి శుభాకాంక్షలు విద్యార్థులు, యువత ,ప్రజలకు తెలిపారు.

కోళ్ల ఫారాలపై చర్యలు తీసుకోవాలి



బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లో నిబంధనలకు విరుద్ధం గా కోళ్ల ఫారాలు నడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా కోళ్ల ఫారాలను కోళ్ల ఫారాల యజమాన్యాలు ఇష్టరాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నెలకొల్పడం వల్ల రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు తీవ్ర దుర్గంధ వాసన వెదజల్లుతుందని పేర్కొంటున్నారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోళ్ల ఫారాల యజమాన్యలపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు జరుపుకోవాలి



బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం లోని మర్ల పేట గ్రామంలో బి .ఆర్ .ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్య రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని పిలు పునిచ్చారు. వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని వేడుకుం టున్నట్లు పేర్కొన్నారు. మర్లపేట గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి. ఆర్. ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ నిధుల పనులపై రగడ



రూ.10 లక్షల అభివృద్ధి పనుల నాణ్యతపై ఆరోపణలు

పనులు నాసిరకంగా ఉన్నాయని ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి విమర్శ

బెదిరింపుల ఆరోపణలపై విచారణ చేపట్టాలని డిమాండ్

మంథని రూరల్ ప్రభాతవార్త: మంథని మండలం విలోచవరం గ్రామంలో ఎస్సీ కాంపౌండ్స్ అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేటాయించారని ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రొడ్డ రాజేశ్వరరావు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో చేపడుతున్న పనుల నాణ్యతపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామ సర్పంచ్ కొండ ప్రేమలత-రవీందర్ తీర్మానం మేరకు పనులు చేపడుతున్నారని, అయితే ఆయా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని రాజేశ్వరరావు ఆరోపించారు. ప్రస్తుతం చేపడుతున్న కాలువలు, ఇతర అభివృద్ధి పనుల పరిస్థితిని ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఎస్సీ ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగలేదని, ప్రస్తుతం పనుల నాణ్యతపై ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. మాజీ వార్డు సభ్యుడిని బెదిరించినట్లు వచ్చిన ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పారిశుద్ధం, మోలిక వసతుల పరిస్థితిపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతతో ఉండేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అభివృద్ధి పనులపై విమర్శలు, అభిప్రాయ భేదాలు ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేయాలని, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులకు తావులేకుండా చూడాలని రాజేశ్వరరావు సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.



రవీందర్ మరణం పార్టీకి సంఘానికి తీరని లోటు

ఆర్జి 3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి

రామగిరి ప్రభాతవార్త టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు, మందమర్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జె. రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి టీబీజీకే ఎస్ బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు అని,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం 3 ఎపిఏ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అన్నారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీ స్థానిక బుద్దె సత్యనారాయణ భవన్‌లో ఆదివారం జె. రవీందర్ సంతాప సభను నిర్వహించారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ రవీందర్ మరణం బిఆర్ఎస్ సంఘానికి తీరని లోటు అని, ఉద్యమ కాలం నుండి టిఆర్ఎస్ లో పనిచేస్తూ అక్కడ ఎమె ల్యేల గెలుపులో కీలకపాత్ర పోషించడం జరిగిందని యూనియన్ గెలుపులో అతని కృషి ఎంతో ఉందని ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరం అని , రవీందర్ కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్, కేంద్ర కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, బుద్దే ఉదయ్, అల్లం తిరుపతి, దాసరి మల్లేష్, శ్రీకాంతారావు, పూసాల శేఖర్, పెరిక రమేష్, వీరగోని సంతోష్, మాదాసు చంద్రయ్య, రాఘవరెడ్డి, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

గోదావరి వంతెన పనుల వద్ద రూ.౩౦ వేల విలువైన స్టీల్ రాడ్లు మాయం

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం పోతారం గ్రామ శివారులో గోదావరి నదిపై కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనుల వద్ద సుమారు రూ.30 వేల విలువైన ఐదు క్వింటాళ్ల స్టీల్ రాడ్లు మాయమైన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోతారం గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వంతెన నిర్మాణం కోసం తీసుకొచ్చిన స్టీల్ రాడ్లు కనిపించడం లేదని సైట్ సెక్యూరిటీ సిబ్బంది మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా స్టీల్ రాడ్లు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ ఘటనలో స్థానికంగా నివసించే అనిల్ ప్రమేయం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని శ్రీనివాస్ తెలిపారు.స్వాధీనం చేసుకోవడంతో పాటు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త: గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామ చెరువు వద్ద బతుకమ్మ ఉత్స వాలకు ఏర్పాట్లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. గత కొన్ని సంవత్స రాలుగా చెరువు కట్ట వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామస్తులు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన పాలకవర్గం చెరువు పరిసరాల్లోని ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించి, ప్రొక్లెయిన్ సహాయంతో ప్రాంతాన్ని చదును చేసే పనులను చేపట్టింది. ఈ పనులను స్థానిక సర్పంచ్ నల్ల నీరజ-సతీష్‌రెడ్డి ,వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ వద్ద అవస రమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం



ధర్మపురి, ప్రభాతవార్త: ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనుల ను మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లా డుతూ ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

నిత్యాశ్రీకి జీవన్ రెడ్డి ప్రశంస...

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ హైదరాబాద్ వారు కళాభారతి కరీంనగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కూచిపూడి నాట్యపోటీలలో జగిత్యాలకు చెందిన నాట్యాగురువు గుండి యమున శ్రీ శారదా సిద్ధిరామ నాట్యాలయం నుండి చిన్నారి మహాదేవుని నిత్యాశ్రీ జిల్లా స్థాయిలో నాట్యప్రదర్శనలో ద్వితీయ బహుమతి గెలుపొం దిన సంద ర్భంగా ఆ అవార్డును మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకు న్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి నిత్యాశ్రీ ప్రతిభను అభినందించి భవిష్యత్తులో మరిన్ని ప్రతిభా పాటవాలను ప్రదర్శించి జిల్లా కు, తల్లిదండ్రులకు పేరు తేవాలని కొనియాడారు.







పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

వీరేశ్వర యూత్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వీరేశ్వర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి అన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని వీరేశ్వర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీలో మట్టి గణపతి విగ్రహాల ను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కటకం కమలాకర్, వీరగోని సంతోష్, గొర్ల కుమార్, కట్ల సంతోష్, రేగళ్ల రవి, మడికొండ మహేందర్, గాండ్ల సతీష్, బోయినపల్లి శ్రీకాంత్, రావు తిరుమల్, సంజీవ్, చిరంజీవి, వినయ్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం అధ్యక్షునిగా మైదాం సందీప్

రామగిరి ప్రభాతవార్త : రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షునిగా ఆదివారం పేట గ్రామానికి చెందిన మైదాం సందీప్ నియమితు లయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు, బీజేపీ మంథని నియోజక వర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రామగిరి మండల బీజేపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్ కలిసి నూతన అధ్యక్షుడు మైదాం సందీప్‌కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదాం సందీప్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి



రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ప్రధాన కార్య దర్శి తొట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్ మరియు తనకు సహకరించిన తోటి నాయకులు, కార్యకర్తలం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో మంథనిలో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆయన తెలిపారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

మంథని ప్రభాతవార్త : మట్టి వినాయక విగ్రహాల ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్య మవుతుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో భట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, కౌన్సిలర్లు ఎల్లంకి వంశీ, లైశెట్టి రజిత రాజుతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



వాసవి ,వనిత,లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

నేరేడుచర్ల సెప్టెంబర్13 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కొరకు వినాయకచవితి పండుగ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థలైన వాసవి, వనిత, క్లబ్ ల ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ ఆర్థిక సహకారం తోఆదివారం సాయంత్రం నేరేడుచర్లలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ



కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి, మాజీ డిస్టిక్ ఇన్ ఛార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ కార్యదర్శి చెరుకు రాము, కోశాధికారి చారు గుండ్ల వెంకటేశ్వర్లు, వనిత క్లబ్ అధ్యక్షురాలు చారు గుండ్ల మల్లిక, కార్యదర్శి ఊర్మిళ, కోశాధికారి జగిని శ్రీవాణి, ఊటుకూరి నటరాజ్, భువనగిరి అంజయ్య, వీరవల్లి శ్రీనివాస్, గొళ్ల సైదయ్య, చందా కిషన్, పాల్వాయి గోపాలకృష్ణ, చక్క లక్ష్మణరావు, గరిణె జ్యోతి, కొక్కొండ్లసుజాత, గొళ్ల పద్మ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి ,క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు, రాచకొండ రామ కోటేశ్వరరావు,నగేష్ జెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మన్‌గా సాముల రామిరెడ్డి

అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

హుజూర్ నగర్ క్రైమ్ , సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మన్‌గా హుజూర్ నగర్ బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో ఆదివారం వెలువడ్డ పలితాల్లో ఒక్క ఓటు తో స్వల్ప ఆధిక్యంతో చైర్మన్‌గా ఎన్నికైయ్యారు . గెలుపొందిన రామిరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, టి పి సి సి జనరల్ సెక్రటరీ ఈద్దుగంటి సుబ్బారావు లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణతో పాటు బార్ అసోసియేషన్ అభివృద్ధికి సాముల రామిరెడ్డి నాయకత్వం దోహదపడుతుందని ఆకాంక్షించారు. చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్‌కు మరింత పేరు



ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఒక్క ఓటు తేడాతో సాధించిన ఈ విజయం న్యాయవాద వర్గాల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ఫలితాలు వెలువడిన అనంతరం సాముల రామిరెడ్డికి పలువురు న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం తో పాటు బార్ అసోసియేషన్ బలోపేతం, న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో నూతన చైర్మన్ సాముల రామిరెడ్డి సమర్థవంతమైన పాత్ర పోషించనున్నారని చెప్పారు.

మట్టి గణపతులనే పూజించి పర్యావరాన్ని కాపాడాలి

డీజేలపై నిషేధం: సీఐ చరమంద రాజు



హుజూర్ నగర్ క్రైమ్ , సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు కోరారు .హుజూర్ నగర్ లోని సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ చరమంద రాజు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని సూచించారు.మండపాల వద్ద ,నిమజ్జన ఊరేగింపులలో డీజేలను పూర్తిగా నిషేధించినట్లు పేర్కొన్నారు. మండప నిర్వాహకులు జిల్లా ఎస్పీ జారీ చేసిన అన్ని మార్గదర్శకాలను పాటించాలని మండపాల వద్ద ఎటు వంటి నిబంధనల ఉల్లంఘన జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు .మట్టి వినాయకుల ప్రతిమలను పూజించడం ద్వారా భక్తిభావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా చేయూతనిచ్చిన వారమవుతామని అన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు కోటేష్, ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ప్రజాప్రతినిధులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్ ముందు ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13 పట్టణంలోని బీసీ బాలుర గురుకుల హాస్టల్ ముందు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఒకవైపుకు ఒరిగిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులదోరి సోలార్ పవర్ ప్లాంట్ నుంచి నార్కట్‌పల్లి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్‌లో భాగంగా ఈ స్తంభాలను ఏర్పాటు చేశారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా స్తంభాలు ఒకవైపుకు వాలిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని స్థానికులు భయాందోళనకు గురవు తున్నారు. హాస్టల్‌లో విద్యార్థులు నివసిస్తుండటంతో పాటు పరిసర ప్రాంతాల్లో చిన్నారులు నిత్యం ఆడుకుంటుంటారని, ప్రమాదం జరిగితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు కోరుతున్నారు.ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యార్థులు, చిన్నారులు, స్థానికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



ఏచూరి ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఎర్రజెండా నాయకుడు ఏచూరి



నకిరేకల్, ప్రభాతవార్త, సెప్టెంబరు 13, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం నకిరేకల్ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి రెండో వర్ధంతిని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రా రాఘవరెడ్డి భవన్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సీతారాం ఏచూరి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఎర్రజెండా నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడంతోపాటు 2005 నుంచి 2017 వరకు 12 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలను పార్లమెంటులో బలంగా వినిపించారని తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్యవాదం, ఆర్థిక, సామాజిక న్యాయం, సామాన్య ప్రజల హక్కుల కోసం పార్లమెంటులో తన వాణిని వినిపించిన గొప్ప పార్లమెంటేరియన్‌గా సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నకిరేకల్ టౌన్ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, ఒంటెపాక కృష్ణ, చెన్నబోయిన నాగమణి, చాకుంట్ల నరసింహా, బండమీది ఎల్లయ్య, గుడుగుంట్ల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న నల్గొండ జెడ్పీ సీఈఓ దంపతులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి గ్రామంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవ స్థానాన్ని నల్గొండ జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆయన సతీమణి కోమల దేవి దంపతులు ఆదివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దంప తులు శ్రీవారిజాల వేణు గోపాల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయ అర్చకులు వారికి పూజా కార్య క్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలు, వేద ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, పూజా కార్యక్రమాల వివరాలను వారికి వివరించారు.

బీఎస్ఎస్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

వృత్తి విద్యా నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్తు సర్పంచ్

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13 పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఎస్ఎస్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టి ట్యూట్ ప్రారం భోత్సవ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన కొయ్యడ నర్సింహా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విద్యా సంస్థను ప్రారంభించారు.ఈ కార్య క్రమానికి నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ హాజరై నూతన విద్యా సంస్థను సందర్శించి నిర్వాహకులకు శుభా కాంక్షలు తెలిపారు. విద్యార్థులకు వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందించడంలో ఈ సంస్థ దోహదపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బకరం జనార్దన్, నాయకులు శంకర్ రెడ్డి, గంగాధర్, దేవేందర్, నాగరాజు, పరుశరామ్, చిరంజీవి పాల్గొన్నారు.



శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా సీపీ పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.ముఖ్యమైన భద్రతా చర్యలు మార్గదర్శకాలు: కంట్రోల్ రూమ్ సీసీ నిఘా: పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ ద్వారా ముఖ్య కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలు, నిమజ్జన మార్గాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని సీపీ తెలిపారు. మండపాల వద్ద జాగ్రత్తలు: ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. వాలంటీర్లు 24 గంటలూ మండపం వద్ద అందుబాటులో ఉంటూ పోలీసులకు సహకరించాలి. మండపాల వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖల ఎమర్జెన్సీ ఫోన్ నంబర్ల బోర్డులను ప్రదర్శించాలి. నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు: మానకొండూరు, కొత్తపల్లి, చింతకుంట తదితర ప్రధాన నిమజ్జన ఘాట్ల వద్ద పటిష్ట బందోబస్తు, తగినన్ని భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్ దీపాలు, ముందస్తుగా గజ ఈతగాళ్లను (స్విమ్మర్లు) సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ రూట్ మ్యాప్: విగ్రహాల ఊరేగింపు సాగే మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు రూట్ మ్యాప్‌ను అమలు చేస్తున్నారు. రోడ్లకు అడ్డంకిగా ఉండే విద్యుత్ వైర్లు, చెట్ల కొమ్మలను సంబంధిత శాఖల ద్వారా తొలగించారని తెలిపారు. అనుమానిత సమాచారం కోసం డయల్ 112 సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సీపీ హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే ఖిడయల్ 100ఖి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ విజయవంతం చేయాలని కమిషనర్ గౌష్ ఆలం ప్రజలను, ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.

శాస్త్రీయ ఆధారాలతో
సమర్థవంతమైన దర్యాప్తు

నేరాల నియంత్రణపై సీపీ గౌష్ ఆలం సమీక్ష



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : నేరం జరిగిన వెంటనే శాస్త్రీయ ఆధారాలతో సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సీపీ గౌస్ ఆలం ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఆగస్టు నెల నెలవారీ నేర సమీక్ష సమావేశంలో నేర నియంత్రణ, దర్యాప్తు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, సైబర్ నేరాలు, మహిళలు-చిన్నారుల భద్రత, డ్రగ్స్, ట్రాఫిక్ తదితర అంశాలపై సమీక్షిం చారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. **మహిళలు, చిన్నారుల భద్రత:** మహిళలు, చిన్నారులపై నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పోక్ సో , అత్యాచారం, ఇతర మహిళా సంబంధిత కేసుల్లో కోర్టు విచారణ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.**సైబర్ నేరాల నియంత్రణ:** సైబర్ నేర బాధితులకు వీలైనంత త్వరగా నగదు రికవరీ చేయడంతో పాటు, మోసాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెయిర్ సి ఐ ఈ ఆర్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీని వేగవంతం చేయాలన్నారు **డ్రగ్స్, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం:** మాదకద్రవ్యాలు, గుట్కా, పేకాట, అక్రమ ఇసుక రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివార ణకు ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఈసమావేశంలో అదనపు డీసీపీ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. కృష్ణమూర్తి, ఏసీపీలు, సీఐలు, అధికారులు పాల్గొన్నారు.

ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

జిల్లా అధ్యక్షుడిగా ఫజలుల్లా బేగ్‌నూతన జిల్లా కమిటీ ఎన్నిక

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా కమిటీ ఎన్నిక ఆదివారం జగిత్యాలలోని స్పెసీ హోటల్‌లో సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన పలువురు ఉర్దూ జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మిర్జా ఫజలుల్లా బేగ్ను తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీలో వివిధ పదవులకు పలువురు జర్నలిస్టులకు బాధ్యతలు అప్పగించారు.గౌరవ అధ్యక్షులు: ఇర్ఫాన్ జాఫర్ రషీద్, ఇలియాస్ అహ్మద్ ఖాన్ జనరల్ సెక్రటరీ: సయ్యద్ గౌస్ (షమ్ము) ఉపాధ్యక్షులు: మహ్మద్ చాంద్ పాషా, ఎం.ఏ. అజీజ్ జాయింట్ సెక్రటరీలు: ఖాజా సల్మాన్, మహ్మద్ జాకీర్ అలీ, కోశాధికారి: షేక్ మజహర్ (ముఆజ్) ఆర్గనైజింగ్ సెక్రటరీ: అబ్దుల్ రబ్ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు: మహ్మద్ యూనుస్, సయ్యద్ అహ్మద్, రిజ్వాన్ సిద్ధిఖీ, మహ్మద్ సమీర్, ఫిరోజ్, మహ్మద్ షకీల్, ఇక్బాలుద్దీన్.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు మిర్జా ఫజలుల్లా బేగ్ మాట్లాడుతూ, ఫెడరేషన్ తనపై ఉంచిన బాధ్యతకు కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు జర్నలిస్టుల ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్ మరియు జనరల్ సెక్రటరీ మహ్మద్ గౌస్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, సహకారంతో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన ఫజల్ బెగ్ ను నూతన కార్యవర్గాన్ని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ లు అభినందించారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

మానకొండూర్ సీఐ శ్రీలత

మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండల ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూరు సీఐ శ్రీలత ఆదివారం సూచించారు. సిఐ శ్రీలత ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. సోమవారం నుండి తొమ్మిది రోజులపాటు కొనసాగే గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, భక్తి పాటలను మాత్రమే ఆలకించాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద డీజే లు పెట్టవద్దని హెచ్చరించారు. కుల మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ సోదరుల ప్రార్థన సమయంలో గణేష్ భక్తులు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. మండలంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీఐ తెలిపారు.



లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం

పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, రాజీ మార్గమే రాజమార్గమని భావించి పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కరించుకున్నారని ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీకి ఆస్కారమున్న 228 రెగ్యులర్ కేసులు, 56 పెట్టీ కేసులు, 823 డ్రంకన్ డ్రైవ్, 75 సైబర్ క్రైమ్ కేసులతో పాటు 11,456 ట్రాఫిక్ ఈచలాన్లను విజయవంతంగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు బ్యాంకుల్లో నిలిపివేసిన రూ.2,79,030 మొత్తాన్ని తిరిగి అందజేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా కేసుల పరిష్కారానికి విశేషంగా కృషి చేసిన కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రావణ్ యాదవ్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీ టీచర్‌తో అసభ్య ప్రవర్తన..

కొక్కు గంగాధర్ సస్పెన్షన్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

అంగన్వాడీ టీచర్‌తో అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదులపై బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్‌ను రాష్ట్ర పార్టీ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది.ఈ ఘటనపై జిల్లా బీజేపీ అధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర పార్టీకి ఫిర్యాదు చేయగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూదరి అరుణ తదితరులు సెప్టెంబర్ 11న బాధిత అంగన్వాడీ టీచర్‌ను కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఈ ఘటనపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బాధిత అంగన్వాడీ టీచర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి, ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఘటనకు సంబంధించిన వార్తలు ప్రింట్, సోషల్ మీడియాలో రావడంతో పార్టీ ప్రతిష్ఠకు నష్టం కలిగిందని రాష్ట్ర పార్టీ పేర్కొంది. రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సిఫార్సు మేరకు విచారణ పూర్తయ్యే వరకు కొక్కు గంగాధర్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అలాగే ఏడు రోజుల్లోగా తన వివరణను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించింది కాగా, ఈ వ్యవహారంలో ఎంపీ అరవింద్ తగ్గేదేలే' అన్నట్టుగా వ్యవహరించారని, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వ్యక్తి పట్టణ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యక్రమాలను ఎలా నిర్వహించగలమనే విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అదేవిధంగా, బాధిత అంగన్వాడీ టీచర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే సహకారం తీసుకున్నారనే వార్తలు కూడా అర్వింద్ ఆగ్రహానికి మరింత కారణమయ్యాయని సన్నిహితుల సమాచారం.ఏదేమైనా, పార్టీ క్రమశిక్షణ విషయంలో తాను రాజీపడేది లేదని, పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గబోనేనే స్పష్టమైన సంకేతాలను ఎంపీ అరవింద్ మరోసారి ఇచ్చారనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.

బిఎల్‌వో బూతులను పరిశీలించిన తహసీల్దార్ విజయ్ కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త:

ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్ది, పచ్చునూర్, దేవంపల్లి గ్రామాలలోని బి ఎల్ ఓ బూతులను మానకొండూరు తాహ సిల్దార్ విజయ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాహ సిల్దార్ మాట్లాడుతూ ఇటీవల ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రత్యేక ఓటర్ నమోదు లో సరైన ధ్రువీకరణ పత్రాలు అందించని వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని, నోటీసులు అందుకున్న వారు వెంటనే ఆయా గ్రామాల బిఎల్ఓ కు సరైన ధ్రువీకరణ పత్రాలను అందజేసి ఓటర్ నమోదు చేసుకోవాలని తాహసిల్దార్ సూచించారు. ఓటర్ నమోదు సవరణను బి ఎల్ వోలు వేగవంతంగా చేపట్టాలని తాహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ది ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, ఆర్ఐ 1, ఆర్ ఐ 2 అశోక్ , తాహసిల్దార్ సిబ్బంది, జిపిఓలు, గ్రామాల బిఎల్ ఓ లు పాల్గొన్నారు.

